నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శనివారం
20 ఏప్రిల్ 2024
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల

# ‘గొట్టిపాటి’కి పోటెత్తిన అద్దంకి



- అద్దంకిలో అట్టహాసంగా గొట్టిపాటి రవికుమార్ నామినేషన్
- గొట్టిపాటి నామస్మరణతో మారుమోగిన అద్దంకి
- ఆలయాల్లో దంపతుల ప్రత్యేక పూజలు
- అభిమాన నేతపై పెల్లుబికిన ప్రజాభిమానం
- యువతలో జోష్ నింపిన గొట్టిపాటి తనయులు
- ఎండ తీవ్రతను లెక్కచేయని తమ్ముళ్లు, మహిళలు
- ఆకట్టుకున్న డీజే, కేరళ నృత్యాలు
- 1.5 కిలోమీటర్లు 1.30 గంటలు సాగిన ర్యాలీ
- ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటా: గొట్టిపాటి రవికుమార్
- ప్రభుత్వ ఏర్పాటు కూటమిది.. ప్రజల కష్టాలను తీర్చేది బాబు

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

అద్దంకిలో గొట్టిపాటి మాస్ ఎంట్రీ అదుర్స్.. అభిమాన నాయకుడు ముందుకు కదులుతుంటే వేలాది మంచి జయ జయధ్వానాలతో అడుగువేస్తున్నారు. అద్దంకి పట్టణం గొట్టిపాటి అనుచరులు, ప్రజలు, పార్టీ వర్గీయులతో ఎటుచూసినా జన సంద్రంగా మారింది. వేలాది మంది ప్రజాభిమాన సైన్యంకు అభివాదం చేస్తుం డగా తమ అధినాయకుడి కోసం ప్రజలు అదేస్థాయిలో తరలివచ్చారు. అద్దంకి టిడిపి అభ్యర్థిగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ నామినేషన్ ఆద్యంతం ప్రజలు, పార్టీ వర్గీయులు మధ్య అట్టహాసంగా జరిగింది. అద్దంకి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ నామినేషన్ అట్టహా సంగా

మిగతా 3లో



# టిడిపిలోకి వలసలు

ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార పార్టీకి క్యాడర్ దూరం

ఒంగోలులోని ప్రతి డివిజన్‌లో వైసిపి శ్రేణుల వలసల బాట

దామచర్ల సమక్షంలో తెదేపా తీర్థం పుచ్చుకున్న వైనం

12 లో...

# కొండపి కూటమి అభ్యర్థిగా ఎమ్మెల్యే స్వామి నామినేషన్

- వలసపక్షిని ఓడించండి
- అభివృద్ధి ప్రదాతలను గెలిపించండి
- బాబుతోనే రాష్ట్రానికి భవిత
- ఎన్‌డిఏ కూటమిని ఆశీర్వదించండి
- ఓటర్ దేవుళ్ళకు స్వామి విజ్ఞప్తి

కొండపి, మేజర్‌న్యూస్: అశేష జన సందోహం నడుమ కొండపి నియోజకవర్గ ఎన్‌డిఏ కూటమి (తెదేపా, భాజపా, జనసేన) బలపర్చిన అభ్యర్థిగా ఎమ్మెల్యే స్వామి శుక్రవారం నామినేషన్ వేశారు. వల్లూరమ్మ తల్లి ఆశీస్సులతో కొండపి నియోజకవర్గం టిడిపి జనసేన బిజెపి బలపరిచిన అభ్యర్థిగా డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయస్వామి, పార్టీ సీనియర్ నాయ కులు దామచర్ల పూర్ణచంద్రరావు, మాగుంట రాఘవరెడ్డి, నాయకులతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం కొండపిలో టంగుటూరు మార్గంలో హెచ్.పి పెట్రోల్ బంక్ పక్కన ఏర్పాటు

మిగతా 3లో





## దర్శి భవిష్యత్తుకు భరోసా

**22న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి నామినేషన్**

తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి దర్శి నియోజకవర్గ అభ్యర్థిగా ఈనెల 22న నామినేషన్ దాఖలు చేస్తున్నట్లు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రకటించారు. తెలుగుదేశం జనసేన బిజెపి కుటుంబ సభ్యులు అభిమానులు నాయకులు శ్రేయోభిలాషులు పాల్గొని జయప్రదం చేయాలని పేర్కొన్నారు. దర్శి పట్టణంలో కురిచేడు రోడ్డులో పార్టీ కార్యాలయం నుంచి ఉదయం 10 గంటలకు ర్యాలీగా బయలుదేరి ఎమ్మార్వో కార్యాలయానికి చేరుకొని నామినేషన్ దాఖలు చేయడం జరుగుతుందని వెల్లడించారు. నామినేషన్ పార్టీ పెద్దలు

మిగతా 3లో




రాష్ట్రంలో కూటమిదే విజయం




ముత్తుముల అశోక్‌రెడ్డి నామినేషన్ దాఖలు

# ఎరిక్షన్ వెంటే పసుపుదండు

- కోలాహలంగా అసెంబ్లీ అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు నామినేషన్
- ఎండను లెక్కచేయకుండా కదలిన టిడిపి, జనసేన, బిజెపి, ఎంఆర్‌పిఎస్ శ్రేణులు
- ర్యాలీకి పోటెత్తిన మహిళలు, కార్యకర్తలు, గజమాలతో స్వాగతం
- ఎరిక్షన్ బాబు, మాగుంట విక్టరీ సింబల్‌తో ర్యాలీలో అభివాదం



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: యర్రగొండ పాలెం టిడిపి అసెంబ్లీ అభ్యర్థి ఎరిక్షన్ బాబు నామి నేషన్ అట్టహాసంగా జరిగింది. వేలాది మంది టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలు ఎరిక్షన్ వెంట నడిచారు. నామినేషన్ దాఖలు చేసేందుకు గూడూరి ఎరిక్షన్ బాబు ఊరేగింపుగా వెళ్ళారు. ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎరిక్షన్ బాబు పోటీచేస్తున్న పార్లమెంట్ అసెంబ్లీ స్థానాలను అఖండ మెజారిటీతో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. తొలిసారిగా టికెట్ పొందిన ఎరిక్షన్ బాబు శుక్రవారం యర్రగొండపాలెంలో పార్టీ సీనియర్ నేతలతో కూటమి పార్టీలు జనసేన బీజేపీ కలిసి ఎంఆర్పిఎస్ మద్దతుతో నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ బలోపేతానికి, కార్యకర్తల్లో ఆత్మవిశ్వాసం నింపేం దుకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో నియోజకవర్గం నుంచి వేలాది మంది తరలివచ్చారు. వీరిలో మహిళలు ఎక్కువ ఉండటం ఆశ్చర్యానికి గురి చేసింది. బగ్గుమనే ఎండను సైతం లెక్కచేయకుండా మహిళలు ఉత్సాహంతో జై టీడీపీ జై ఎరిక్షన్ బాబు మాగుంట అని కేకలతో

మిగతా 3లో

# గులకరాయి డ్రామాకు తెరతీసిన సీఎం జగన్



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గతంలో కోడి కత్తి డ్రామా లాగా గులకరాయి డ్రామాకు తెర తీశారని మాజీ మంత్రి,టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద బాబు విమర్శించారు.శుక్రవారం వేమూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ జగన్ మీదకు గులకరాయి వేశాడని ఒక బీసీ వర్గానికి చెందిన యువకుడిపై హత్యాయత్నం కేసు నమోదు చేశారని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి డ్రామాల కు మరో యువకుడు బలవుతున్నాడని ఆందోళన వ్యక్తం జేశారు.కేవలం సానుభూతి ఓట్లు పొందాలని జగన్మోహన్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని రాష్ట్ర ప్రజలు అన్ని గ్రహిస్తున్నారని తెలియజేశారు.వేమూరు నియోజ కవర్గం లో అధికారంలో ఉన్నా లేకున్నా నియోజకవర్గ ప్రజలతోనే ఉంటున్నానని, గెలుపొంది తాను చేసిన మంత్రిత్వ శాఖనే చేసి నటువంటి వ్యక్తి ఎక్కడికి వెళ్లారో అనేది అందరికి తెలుసన్నారు.ఎక్కడి నుంచో నియోజకవర్గానికి వచ్చిన వ్యక్తి ఈ ప్రాంత ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా కులాల మధ్య,వర్గాల మధ్య గొడవలు పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. గతంలో కొండేపి ప్రాంతంలో కూడా ఇదే విధానాలను అనుసరించి అక్కడ ప్రజల లో,పార్టీ నాయకుల లో ఉన్న వ్యతిరేకతతో ఇక్కడికి వచ్చి పడ్డాడని ఇక్కడ కూడా అదే విధానం కొనసాగిస్తున్నా డన్నారు. ఎన్నికలు అయిపోతే తట్టా బుట్టా సర్దుకుని వెళ్లే వ్యక్తులు మనకు అవసరమా అని ప్రశ్నించారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలని ఆనంద బాబు పేర్కొన్నారు. సమావేశంలో టిడిపి నాయకులు జొన్నలగడ్డ విజయ బాబు,జనసేన సమన్వయకర్త ఊసా రాజేష్, జనసేన జిల్లా కార్యదర్శి సోమరౌతు అనురాధ,తదితరులున్నారు. అనంతరం వేమూరు మండల తెలుగు దేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సంద ర్భంగా పార్టీ శ్రేణులతో ఆయన మాట్లాడుతూ 22వ తేదీ తాను నామినేషన్ దాఖలు చేయనున్న నేపథ్యం లో సోమవారం మండల పరిధిలోని తెలుగు దేశం, జనసేన,బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చే విధంగా కార్యక్రమాలను రూపొందించాలని ఆయన పేర్కొన్నారు.

## విజయోత్సవాన్ని తలపించిన కోన నామినేషన్ ర్యాలీ



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: వైఎస్ఆర్సిపి బాపట్ల ఎమ్మెల్యే అభ్యర్థి కోన రఘుపతి నామినేషన్ దాఖలు సందర్భంగా బాపట్లలో పండుగ వాతావరణం కనిపించింది. నామినేషన్ దాఖలు సందర్భంగా నిర్వహించిన ర్యాలీకి బాపట్ల నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా కదిలి వచ్చారు.కోన నామినేషన్ సందర్భంగా వై ఎస్ ఆర్ సి పి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వచ్చారు. సినిమా హాల్ సెంటర్, గడియార స్తంభం సెంటర్, పాత బస్టాండు మీదుగా సాగిన నామినేషన్ ర్యాలీ విజయోత్సవాన్ని తలపించిందని బాపట్ల వాసులు చెబుతున్నారు. ర్యాలీ సందర్భంగా డిజె సౌండ్లు, డప్పుశబ్దాలు, బాణాసంచా మోతలతో బాపట్ల పట్టణం మోతెక్కిపోయింది. కాగా ర్యాలీలో కోనా తో పాటు వారి సతీమణి కోన రమాదేవి, ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్, మాజీ ఎమ్మెల్యే అనంతవర్మ రాజు, మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి, సినీ రచయిత్రి కోన వెంకట్, కోన గోవింద్ తదితరులు పాల్గొన్నారు.నామినేషన్ల దాఖలుకు ముందు బాపట్ల భావన్నారాయణ స్వామి ఆలయంలో నామినేషన్ పత్రాలతో కోన కుటుంబం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ ర్యాలీగా కొమ్మినేని అంకుల్ రైస్ మిల్ నుండి సినిమా హాల్ సెంటర్ , గడియార స్తంభం సెంటర్ మీదగా పాత బస్టాండ్ సెంటర్ చేరుకొని బాపట్ల తహసిల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి కోన దంపతులిద్దరూ నామినేషన్ దాఖలు చేశారు.

## ఆర్వో కార్యాలయాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: చెడునడత కలిగిన వ్యక్తులు, రౌడీ షీటర్స్ పై నిఘా ఉంచాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పోలీస్ అధికారులను ఆదేశించారు. బాపట్ల జిల్లాలోని అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాలకు ఏప్రిల్ 18వ తేదీ నుండి నామినేషన్ ల ప్రక్రియ మొదలైనందున ఏటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో రాజకీయ పార్టీ అభ్యర్థులు నామినేషన్ దాఖలు ప్రక్రియ సజావుగా సాగేందుకు ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు, సిబ్బంది ఏప్రిల్ 19న శుక్రవా రం రాజకీయ పార్టీల అభ్యర్థుల ర్యాలీలు నిర్వహించు మార్గ ంలో, ఆర్.ఓ కార్యాలయాల వద్ద పటిష్ట బందోబస్తు విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఏప్రిల్ 18 గురువారం నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైనందున జిల్లాలోని ఆర్.ఓ కార్యాలయాల వద్ద విధులు నిర్వహించే పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమ త్తంగా వ్యవహరించాలన్నారు. ఆర్.ఓ కార్యాలయానికి 100 మీటర్ల పరిధిలోకి అభ్యర్థికి సంబంధించిన మూడు వాహ నాలను మాత్రమే అనుమతించాలన్నారు. ఆర్.ఓ వద్ద నామి నేషన్ దాఖలు చేయడానికి అభ్యర్థితో పాటు నలుగురు వ్యక్తులను మాత్రమే కార్యాలయంలోకి అనుమతించాలన్నా రు. అభ్యర్థులకు రక్షణగా వచ్చే ఆయుధాలు కలిగిన పి.ఎస్.ఓ లను సైతం ఆర్.ఓ కార్యాలయంలోకి అనుమ తించరాదని, వారు కూడా కార్యాలయం బయటే వేచి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రధాన రాజకీయ పార్టీ లకు చెందిన అభ్యర్థులు నామి నేషన్లు దాఖలు చేయడానికి ఆర్.ఓ కార్యాలయానికి ర్యాలీ లు గా వెళ్లే అవకాశం ఉంటే వారు సంబంధిత అధికా రుల నుండి పొందిన అనుమతి పత్రాలను పరిశీలించాలన్నారు. ఏ రాజకీయ పార్టీ అభ్యర్థి అయిన అధికారుల నుండి సరైన అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహిస్తే వారిపై చట్టప రమైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రాజకీయ పార్టీ అభ్యర్థులు ర్యాలీలు నిర్వహించుకుంటూ వచ్చే సమయం లో సాధారణ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా, ట్రాఫిక్ కు అంతరాయం కలుగకుండా ముందస్తు చర్యలు తీసు కోవాలన్నారు. ఏప్రిల్ 25వ తేది వరకు జరగనున్న నామినేషన్ ప్రక్రియలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. చెడునడత కలిగిన వ్యక్తులు, రౌడీ షీటర్స్ పై నిఘా ఉంచాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

## తెలుగుదేశం పార్టీలో చేరిన ఎడవూరు వాలంటీర్లు



అమృతలూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: అమృతలూరు మండలం యడవూరు గ్రామానికి చెందిన 10 మంది వైసీపీ చెందిన వాలంటీర్లు శుక్రవారం తెలుగుదేశం పార్టీలో చేరారు.గ్రామానికి చెందిన 10 మంది వైసీపీ కి చెందిన వాలంటీర్స్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పని చేయాలని నిశ్చయించుకొని మాజీ మంత్రి నక్కా ఆనంద బాబును క్యాంపు కార్యాలయంలో కలిసి రానున్న సార్వత్రిక ఎన్నికల లో తెలుగుదేశం పార్టీ -జనసేన పార్టీ కూటమి గెలుపొందే విధంగా కృషి చేస్తామని వాలంటీర్స్ ఆనంద బాబు కు తెలిపారు.యడవూరు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు బొంతా వీరాంజనేయులు,కుర్రా లక్ష్మీ నారాయణ తదితరుల ఆధ్వర్యంలోతెలుగుదేశం పార్టీ లో చేరినకరేటి లక్ష్మీ సౌజన్య,కేసాని వెంకట రమణ,కొక్కిలిగడ్డ ధనరాజ్,మొవ్వ అనగలక్ష్మి,కుర్రా హరిప్రియ,కూచిపూడి శిరీష,కనగాల రాజేష్, తోడేటి సుకన్య, చందోలు కృష్ణ మోహన్,వినుకొండ విక్టోరియాలకు,మాజీ మంత్రి ఆనందబాబు పార్టీ కండువాలు మెడలో వేసి వారిని పార్టీ లోనికి సాదరంగా ఆహ్వానించారు.పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## యానాదుల రాజకీయ ప్రాధాన్యత టీడీపీ తోటే సాధ్యం: శంకర్ ప్రసాద్



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలంలోని కంకటపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఎస్టీ కాలనీలో నివసిస్తున్న యానాది కుటుంబాలను యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షులు తిరువీధుల శంకర్ ప్రసాద్ పరామర్శించారు. ఆయన ఈ సందర్భంగా కాలనీలో మురుగు కాలువల దుస్థితిని, ఇళ్లు, స్థలాలు రాకపోవడం, లోన్లు అందకపోవటం, కరోనా టైంలో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్న వారికి ధైర్యం చెప్పారు. రాబోయే రోజుల్లో ఎన్ డి ఏ కూటమిని గెలిచి చంద్రబాబునాయుడు సీఎం అయితే, మనకు కార్పొరేషన్ ఇతర నామినేటెడ్ పదవులు, 90% సబ్సిడీతో లోన్ లు, ఇల్లు, ఇళ్ల స్థలాలు అన్నీ కాబట్టి ఐదు సంవత్సరాలలో జగనన్న ప్రభుత్వంలో యానాది కుటుంబాలకు ఎటువంటి లబ్ది చేకూరలేదు, యానాది కార్పొరేషన్ ఇవ్వలేదు కాబట్టి మన మనము జనసేన టిడిపి బిజెపిల ఎన్డీఏ కూటమి మద్దతు తెలిపిన టిడిపి పార్టీ బాపట్ల ఎమ్మెల్యే అభ్యర్థి నరేంద్ర వర్మ, బాపట్ల ఎంపీ అభ్యర్థి తేనేటి కృష్ణ ప్రసాద్ కి ఓటు వేసి గెలిపించి నారా చంద్రబాబు నాయుడు మరలా సీఎంగా చేసుకొని యానాది కార్పొరేషన్ ఏర్పాటు చేసుకోవాలని యానాదుల అభివృద్ధి తోడ్పడదామని తిరువీధుల శంకర్ ప్రసాద్ కోరారు.

## ఆటపాటలతో కూడిన విద్య: సీడీపీఓ శైలజ



కర్లపాలెం,మేజర్‌న్యూస్: అంగన్వాడీ కేంద్రాలలోని చిన్నారులకు ఆట పాటలతో కూడిన విద్యను అందించడం జరుగుతుందని ఐసీడీఎస్ సీడీపీఓ శైలజ అన్నారు. కర్లపాలెం బంగారు రెడ్డి పాలెం అంగన్వాడీ కేంద్రంలో (గ్రాడ్యుయేషన్) కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. దీనిలో భాగంగా 5 సం.ఎరాలు నిండిన పిల్లలు ప్రీ అమరి - 1, ప్రీప్రైమరి -2 సిలబస్ పూర్తి చేసుకొని స్కూల్లో చేరడానికి సిద్ధంగా ఉన్న పిల్లలతో 6 అభివృద్ధుల గురించి తల్లులకు తెలియజేసి అక్కడే ప్రదర్శనలా చేసి చూపించారు.సీడీపీఓ బి. శైలజ మాట్లాడుతూ పిల్లల అభివృద్ధి గురించి తల్లులకు తెలియజేశారు. ప్రతి ఒక్క రు 3 నుం చి 6 సం? రాల పిల్లలను అంగనవాడీ కేం ద్రానికి పంపాలని కోరారు.ప్రీ స్కూల్ కు సంబంధించిన సర్టిఫికెట్ పిల్లలకు అందజేయడం జరిగింది. ఈ కార్య క్రమంలో ఏ సి డి పి ఓ బి. లక్ష్మీ పార్వతి ,సూపర్వైజర్ ఎం.నాగమల్లేశ్వరి, అంగన్వాడి , కార్యకర్తలు, అరుణ, నాగలక్ష్మి, వాణి, ధన లక్ష్మి, ఉలమ్మ, రామమ్మ, తల్లులు పాల్గొన్నారు.

## పీసీసీ చీఫ్ షర్మిలా రెడ్డి చేతుల మీదుగా బీఫారం అందుకుంటున్న సుబ్బారావు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వేమూరు అసెంబ్లీ నియోజకవర్గ జాతీయ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రానున్న సార్వత్రిక ఎన్నికలలో పోటీ చేస్తున్న సుబ్బారావు శుక్రవారం ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ వైయస్ షర్మిల రెడ్డి చేతుల మీదుగా పార్టీ బీ ఫామ్ ను అందుకున్నారు. అభ్యర్థి సుబ్బారావు ఎంత కష్టాన్నయినా ఎదుర్కొని, వేమూరు నియోజకవర్గంలో నిజాయితీతో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి అసెంబ్లీలోని కి అడుగు పెట్టాలనే ధీమాను పలువురు నాయకులు కార్యకర్తలు,అభిమానులు వ్యక్తపరిచారు.

## ఘనంగా సత్యనారాయణస్వామి వ్రతాలు



కర్లపాలెం,మేజర్‌న్యూస్: కర్లపాలెం పాత యూనియన్ బాంక్ సమీపంలో ఆర్య వైశ్య సంఘం ,కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ ,వాసవి క్లబ్ ,వాసవి క్వీన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ పూజలు 3 రోజు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పురోహితులు పుచ్చా బాలకృష్ణ ఆధ్వర్యంలో కొల్లపూడి ప్రభాకర్ ,లక్ష్మీకుమారి ల చేత పూజ కార్యక్రమాలు నిర్వహించారు.మహిళలు సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు చేశారు.1500 మంది భక్తులకు అన్నప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యు లు ఉటుకూరి శ్రీనివాసరావు, సామా ప్రసాద్ ,నవతా సుబ్బారావు, పడవల నరేంద్రనాథ్ ,బొమ్మిశెట్టి కిషోర్ కుమార్ ,తడికమళ్ల హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ,జనసేన ను వీడి వైసీపీలో చేరిన పేటేరు నాయకులు



రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సుపరిపాలన అందరికీ నమ్మకం కలిగించిందని తద్వారా ఇతర పార్టీలను వీడి వైసీపీలో చేరుతున్నారని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. శుక్రవారం పెటేరు పంచాయతీలో గల 70 కుటుంబాలు తెలుగుదేశం జనసేన ను వీడి పంచాయితీ వైయస్సార్ పార్టీ ఇంచార్జ్ కనపర్తి రవికిరణ్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ పార్టీలో చేరారు. వీరికి ఎంపీ మోపిదేవి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మోపిదేవి మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో వైసీపీ విజయదుందుభి మోగిస్తుందని రెండవ పర్యాయం ముఖ్య మంత్రిగా జగన్మో హన్ రెడ్డి సుపరిపాలన అందించ బోతు న్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు రావు నెహ్రూ లక్ష్మీ ప్రభాకర్ వైయస్సార్ పార్టీ పట్టణ అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణమూర్తి పాల్గొన్నారు.

# 'గొట్టిపాటి'కి పోటెత్తిన అద్దంకి





**మొదటి పేజీ తరువాయి** జరిగింది. వేలాదిగా తరలివచ్చిన ప్రజాభిమానం నడుమ కార్యకర్తల కు అభివాదం చేస్తూ ముందుకు సాగుతూ గొట్టిపాటి రవికుమార్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి అద్దంకి పట్టణంతో పాటు నియోజకవర్గంలోని ఆయా మండలాల నుంచి వేల సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

**సింగరకొండ ప్రసన్నాంజనేయ ఆశీస్సులతో...**

ఎమ్మెల్యే రవికుమార్ తన నామినేషన్ కార్యక్రమంలో భాగంగా తొలుత సింగరకొండ లక్ష్మీనరసింహస్వామి ప్రసన్నాంజనేయ స్వామి ఆలయాలలో గొట్టిపాటి రవికుమార్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భవాని సెంటర్ వద్ద గల వేయి స్తంభాల ఆలయంలో పూజలు నిర్వహించి అక్కడ నుంచి భారీగా తరలివచ్చిన కార్యకర్తలు అభిమానులు నడుమ తహసీల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు భవాని సెంటర్ వద్ద ప్రారంభమైన పాదయాత్ర ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. బంగ్లా రోడ్డు వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాదయాత్ర ప్రారంభమైన గంట 30నిమిషాల తర్వాత రెవెన్యూ కార్యాలయం వద్దకు చేరుకున్నారు.

**ఎండను లెక్క చేయకుండా....**

గొట్టిపాటి రవికుమార్ నామినేషన్ సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి ప్రజలు, టిడిపి వర్గీయులు భారీగా తరలి వచ్చారు. ఒకవైపు ఎండ తీవ్రత అధికంగా ఉన్న ఎక్కడ కార్యకర్తలు వెనుకడుగు వేయలేదు. వేలాది మంది రవికుమార్ వెంట నడుస్తూ ముందుకు సాగారు. తమ అభిమాన నాయుడుపై పూల వర్షం కురిపిస్తూ తెలుగుదేశం పార్టీ, గొట్టిపాటి జిందాబాద్ అంటు నినాదాలతో అద్దంకి పట్టణం హెూరెత్తిపోయింది. తమ అభి మానాన్ని చాటుకునేందుకు కేరళ నుంచి వచ్చిన నృత్య కళాకారులు ప్రదర్శన డప్పు వాయిద్యాలు విన్యాసాలతో అద్దంకి పట్టణం మారుమోగింది. ఎంత తీవ్రత అధికంగా ఉండటంతో వచ్చిన వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు.

**ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటా: గొట్టిపాటి**

అద్దంకి నియోజకవర్గ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి కూటమి అభ్యర్థిగా అద్దంకి నియోజక వర్గం నుంచి నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న దుష్ట పరిపాలన్నీ అంతమందించాలని చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సుపరిపాలనకు బాటలు వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇప్పటికీ నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందానని ఐదోసారి నామినేషన్ వేయడం జరిగిందన్నారు. నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా తరలివచ్చిన వేలాది మంది ప్రజలకు అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో కూటమికి 160 సీట్లు ఎన్డీఏ తరపున కేంద్రంలో 400 సీట్లు కచ్చితంగా వస్తాయని చెప్పారు. సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా చేసుకొని రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న తెదేపా జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడుకు అందరం సహకారం అందించాల న్నారు. కేవలం కూటమి మాత్రమే ప్రజా సంక్షేమం కోరుకుంటుందని తెలిపారు. రాబోయే రోజుల్లో దుష్ట పరిపాలన అంతమై మంచి పరిపాలన రానుందని తెలియజేశారు.

# కొండపి కూటమి అభ్యర్థిగా ఎమ్మెల్యే స్వామి నామినేషన్





**మొదటి పేజీ తరువాయి** చేసిన బహిరంగ సభలో స్వామి, జోన్ ఫోర్ పరిశీలకులు పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ భూమి రెడ్డి రామ గోపాల్‌రెడ్డి, జనసేన ప్రకాశం జిల్లా పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య, టిడిపి యువ నాయకులు మాగుంట రాఘవరెడ్డి, మాజీ ఎమ్మెల్యే అచ్యుత్ కుమార్‌తో సహా కలసి స్వామీ హాజరయ్యారు. ఈ సందర్భంగా నియో జకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి స్వామి మాట్లాడుతూ కొండేపి నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమంపై పూర్తి అవగాహన ఉందన్నారు. నియోజకవర్గంలో వలస పక్షులకు తావు లేకుండా చేయాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ఆదిమూలపు సురేష్, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను ఉద్దేశించి స్వామి మాట్లాడుతూ ఆదిమూలపు సురేష్ కొండేపి నియోజకవర్గాన్ని నంబర్ వన్ స్థానంలో పెడతానంటూ కల్లబొల్లి మాటలు మాట్లాడుతూ మాయ చేయడానికి ఒక మాయల పకీర్లు సిద్ధమయ్యాడని స్వామి ఎద్దేవా చేశారు. 10 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉండి ఐదేళ్లు రెండు శాఖల మంత్రిగా ఉండి ఎర్రగొండపాలెం నియోజకవర్గాన్ని ఎందుకు నెంబర్ వన్ చేయలేకపోయావు అని ప్రశ్నించారు. సురేష్‌కు నిజంగా దమ్ము, నియోజకవర్గంపై చిత్తశుద్ధి ఉంటే నియోజకవర్గానికి రావాల్సిన డిగ్రీ కాలేజ్ ఎందుకు ఆపావు అని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా దళితులపై దాడులు జరుగుతుంటే ఏనాడు నోరెత్తని నువ్వు దళిత పక్షతి అంటే దళిత జాతి నవ్వుతుందని ఎద్దేవా చేశారు.

**దామచర్ల, మాగుంట కుటుంబాలు అండ: దామచర్ల సత్య**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్య దర్శి దామచర్ల సత్య మాట్లాడుతూ కొండపి నియోజకవర్గానికి, స్వామికి భరోసాగా అండగా దామచర్ల మాగుంట కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా నేరుగా మా ఇంటి తలుపులు తెరిచే ఉంటాయని మీ గడపకు కష్టం రాకుండా దామచర్ల సత్య అడ్డుగా నుంచుంటారని తెలిపారు.

**జగన్‌రెడ్డి జీవితం రక్తచరిత్ర: ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి**

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జీవితం మొత్తం రక్తచరిత్రతో ముడిపడి ఉందని పశ్చిమ రాయల సీమ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఆరోపించారు. నాడు బాబాయి హత్య కేసును నారాసుర రక్త చరిత్రగా చిత్రీకరించారు. అదే కేసులో వైసీపీ ప్రజాప్రతినిధుల హస్తం వున్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు.

కూటమి అభర్థులను గెలిపించుకోవాలి: రియాజ్

జనసేన, తెలుగుదేశం, బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా నేను నామినేషన్ దాఖలు చేసిన స్వామి, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డిని గెలిపించాలని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ అన్నారు. ముందుగా కొండపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసిన స్వామికి అభినం దనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ పరిశీలకులు అడక స్వాములు, జనసేన నియోజకవర్గం సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్, బిజెపి నియోజకవర్గ అధ్యక్షులు బాలకోటయ్య, ఆరు మండలాల తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# దర్శి భవిష్యత్తుకు భరోసా

**మొదటి పేజీ తరువాయి** సీనియర్ నాయకులు నారపుశెట్టి పాపారావు ప్రతిపాదిస్తారని తెలిపారు. టిడిపి రాష్ట్ర నాయకులు, రాష్ట్ర కాపు సంఘం నేత వంగవీటి రాధాక్రిష్ణ, ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ, మాగుంట శ్రీనివాసులురెడ్డి, తనయులు మాగుంట రాఘవరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు దామరచర్ల జనార్ధన్, గొట్టిపాటి రవికుమార్, కొండపి బాల వీరాంజనేయ స్వామి, కనిగిరి టిడిపి ఇంచార్జ్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, మార్కాపురం టిడిపి ఇంచార్జ్ కందుల నారాయణరెడ్డి, గిద్దలూరు టిడిపి ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి, ఎర్రగొండపాలెం టిడిపి ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు, మాజీ జడ్పీ చైర్మన్ మన్నే రవీంద్ర, టిడిపి దర్శి ఇంచార్జ్ గోరంట్ల రవికుమార్, టిడిపి సీనియర్ నేత పమిడి రమేష్, దర్శి నియోజకవర్గ, జిల్లా జనసేన అధ్యక్షులు రియాజ్, జనసేన ఇంచార్జ్ గరికపాటి వెంకట్, మాజీ జనసేన ఇన్చార్జి బొట్టుకు రమేష్ బాబు, బిజెపి ఇంచార్జ్ మాడపాకుల శ్రీనివాసరావు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నారాయణరెడ్డిలు పాల్గొంటారని తెలియజేశారు.

# ఎరిక్షన్ వెంటే పసుపుదండు





**మొదటి పేజీ తరువాయి** యర్రగొండపాలెం దద్దరిల్లింది. యర్రగొండపాలెంలో ఎప్పుడులేని విధంగా టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎరిక్షన్ బాబు నామినేషన్‌కు వేలాది మంది తరలిరావడం మార్పుకు శ్రీకారం చుట్టారు అని అంటున్నారు. ఈ ఎన్నికల్లో రెండో పులివెందుల అని చెప్పుకునే యర్రగొండపాలెం వైసీపీ కంచుకోటను బద్దలు కొట్టినట్లు కనబడుతోంది. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రభుత్వంతోనే ప్రజలు సంతోషంగా ఉంటారని, ఆయన ప్రవేశపెట్టబోయే సంక్షేమ పథకాలే తనను, ఇతర అభ్యర్థులను గెలిపిస్తాయని అన్నారు. యువబృందాన్ని అభివృద్ధి చేయాలనే పార్టీ నిర్ణయం 2024 ఎన్నికలు చాలా ప్రతిష్టాత్మమైనవి అని అన్నారు. ఈ నామినేషన్‌కు యర్రగొండపాలెం నియోజకవర్గంలో నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు వేలాదిగా తరలివచ్చారు.

## పేస్‌లో దంత ఆరోగ్యంపై అవగాహన



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆర్‌కె దంత వైద్యశాల డా.కె.రామకృష్ణ ఆధ్వర్యంలో దంత ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డా.కె.రామకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో దంత ఆరోగ్యంపై అందరూ దృష్టి సారించాలని, బ్రషింగ్ రెండు పూటల చేసుకోవాలని, దంత ఆరోగ్యం మన చిరునవ్వుని ప్రతిబింబిస్తుందన్నారు. ఎత్తు దంతాలు, దంతాల మధ్య గ్యాప్, పిప్పి దంతాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్, సెక్రటరీ యం.శ్రీధర్, కళాశాల ప్రిన్సిపాల్ డా.జివికె మూర్తి, డీన్ స్టూడెంట్స్ అఫైర్స్ డా.ఆర్.వీరాంజనేయులు, ఏఓయం రమణబాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 300 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల హెల్త్ హబ్ కమిటీ, కోఆర్డినేటర్ డా.పి.బ్రహ్మం ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు.

## వల్లూరమ్మ తల్లికి స్వామి పూజలు



టంగుటూరు, మేజర్‌న్యూస్: కొండేపి ఎమ్మెల్యే డాక్టర్ డోల బాల వీరేంజనేయ స్వామి శుక్రవారం కొండపిలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేయటానికి ముందుగా మండలంలోని వల్లూరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేద పండితులు ఎమ్మెల్యే డాక్టర్ స్వామిని వేదమంత్రాలతో ఆశీర్వచనాలు పలికారు. వల్లూరమ్మ తల్లి దీవెనలు అందుకున్న ఎమ్మెల్యే డాక్టర్ స్వామి వల్లూరు నుండి ర్యాలీగా బయలుదేరి టంగుటూరుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా టంగుటూరు ట్రంకు రోడ్డులోని నాలుగు కూడలి వద్ద గల భారతరత్న అంబేద్కర్, జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు ఎమ్మెల్యే స్వామి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ స్వామి, బిజెపి జనసేన, టిడిపి నాయకులు భారీ సంఖ్యలో ర్యాలీగా బయలుదేరి కొండేపికి వెళ్లారు.

## గొట్టిపాటి లక్ష్మి తరుపున నారపుశెట్టి నామినేషన్ దాఖలు



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తరుపున మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు నామినేషన్ దాకలు చేసినట్లు ఆర్.ఓ యం.వి.ఎస్ లోకేశ్వర రావు తెలిపారు. శుక్రవారం ఒక నామినేషన్ దాఖాలు అయ్యినట్లు ఆర్ఓ తెలిపారు. గొట్టిపాటి లక్ష్మి తరుపున మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు, గొట్టిపాటి లక్ష్మి చిన్న మామ కడియాల రమేష్, గొట్టిపాటి అనుచరులు ఒక సెట్ నామినేషన్ వేసినట్లు ఆర్ఓ తెలిపారు. ఇప్పటి వరకు ఏడు నామినేషన్ వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు నామినేషన్‌లు వేసినట్లు ఆర్ఓ తెలిపారు.

## నగరంలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నగరం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన నగరం 11కెవి ఫీడర్ మరమ్మత్తుల నిమిత్తం రేపు అనగా శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నగరం గ్రామ పంచాయితీ పరిధిలోని అన్ని శివారు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు స్థానిక అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎండి నాగుల్‌మీరా తెలిపారు.

# ప్రచారంలో దూసుకెళ్తున్న గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: చంద్రబాబు మీద ఉన్నా నమ్మకంతోగాని, జగన్ మీద ఉన్నా వ్యతిరేకత వలన గాని, గొట్టిపాటి కుటుంబంపై ఉన్నా నమ్మకంతో గాని దర్శి నియోజకవర్గంలో వైసీపీ నుండి టిడిపిలోకి భారీగా చేరికలు నిత్యం కొనసాగుతూనే ఉన్నాయాయి. దర్శిలోని ఎమ్మెల్యే అభ్యర్థి నివాసంలో దర్శి మండలం, చిన్న ఉయ్యాలవాడ గ్రామం వారు 15 కుటుంబాలు దర్శి ఉమ్మడి కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆమె భర్త డాక్టర్ లలిత్ సాగర్ సమక్షంలో వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రూపీనేని వెంకట్రావు, సాధం వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్, రూపీనేని రామారావు క్లస్టర్, పాలంరెడ్డి వీరానాగిరెడ్డి, అంబటి గోవిందరెడ్డి ఆధ్వర్యంలో శాతం శ్రీను, పోటు శ్రీను, గాలం బ్రహ్మం, గాలం వెంకటేశ్వర్లు, కండెబోయిన వెంకటేశ్వర్లు, శాతం అయ్యప్ప, గాలం నరసింహారావు, పోటు శివయ్య, గాలం చిన్నవేంకటేశ్వర్లు, వంకాయల చిన్న,





గంగవరపు ఆశీర్వాదం, పోటు నారాయణ, పోటు అంజయ్య, తదితరులు వైకాపాను వీడి టిడిపిలో చేరారు. కురిచేడు మండలంలోని పడమర గంగవరం గ్రామానికి చెందిన మాజీ ఎ.యం.సి డైరెక్టర్ కాకర్ల కాశయ్య, పరిమిశెట్టి నరసయ్య, దాసరి కొండలు, ఆర్.యం.పి వెంకటేశ్వర్లు, వైకాపాను వీడి టిడిపిలోకి గొట్టిపాటి లక్ష్మి సమక్షంలో చేరారు. కురిచేడు మండలం బయ్యావరం గ్రామానికి చెందిన వైకాపా నాయకులు ఆ పార్టీని వీడి టిడిపిలో చేరారు. ఆ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఆడుసుమల్లి పెద్ద సాంబయ్య, చిన్న సాంబాయ్య, రాంబాబు, మాలేపాటి నరసింహ రావు, సాయి లక్ష్మి, ఆడుసుమల్లి హనుమంతరావు, మరో 10 కుటుంబాలు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆమె భర్త డాక్టర్ లలిత్ సాగర్ ఆధ్వర్యంలో టిడిపి లో చేరారు. పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి కండువాలను గొట్టిపాటి లక్ష్మి కప్పారు.

## జగన్ చెప్పే మాయమాటలు నమ్మి మోసపోవద్దు: కుమారస్వామి

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: జగన్మోహన్ రెడ్డి చెప్పే మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని రేపల్లె పొలిటికల్ మేనేజర్ పూషడపు కుమారస్వామి అన్నారు. మండలంలోని గుళ్ల పల్లి, తూరుపాలెం గ్రామాలలో శుక్రవారం రెండోరోజు శంఖారావం కార్యక్రమాన్ని తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తోనే అన్ని వర్గాల వారు అభివృద్ధి చెందుతారు. నిరుద్యోగులకు ఈ ఐదు సంవత్సరాలలో ఉద్యోగులు కల్పించడంలో జగన్మోహన్ రెడ్డి విఫలమయ్యారు అని ఆయన అన్నారు. ఉద్యోగాలు రావాలంటే రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా ఉండాలి, ఉద్యోగం వచ్చేంతవరకు నిరుద్యోగులకు నెలకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి కల్పించి యువతకు భవిష్యత్తు కల్పించే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ, రేపల్లె జనసేన సమన్వయకర్త మత్తి భాస్కరరావు, జనసేన మండల పార్టీ ఉపాధ్యక్షులు పృథ్వి, బిజెపి నాయకులు కందుల



చంద్రమౌళి, కృష్ణ ప్రసాద్, బాపట్ల పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు ఉప్పాల సాంబశివరావు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి రాంబాబు, క్లస్టర్ ఇన్చార్జులు ఎం ఆర్ కె మూర్తి, ఉయ్యూరు శివకృష్ణ, పి శ్రీనివాస్ రెడ్డి, నాగుల పున్నారావు, నాగుల నరేంద్ర, కాటూరి నాగేశ్వరరావు, తాత సీతయ్య, బట్టు సుధాకర్, వంగర చక్రవర్తి, ఈ ఊరి దుర్గాప్రసాద్, గాది సాంబశివరావు, దాసరి రమణ మాస్టర్, ఏనుగులు కోటేశ్వరావు, మారిశెట్టి ప్రసాద్, పాల శీను, మత్తి సాంబశివరావు, మత్తి వెంకటేశ్వర్లు, మోర్ల సీతారామయ్య గౌడ్, సొంటి కోటయ్య, కందుల వెంకటేశ్వరరావు, దివి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## పది కుటుంబాలు జనసేన లో చేరిక



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: వేమూరు నియోజ కవర్గం కొల్లూరు మండల గ్రామమైన పెదలంక నుండి పది కుటుంబాలు జనసేన పార్టీలోశుక్రవారం చేరారు.వేమూరు పార్టీ కార్యాలయంలో పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు ఆకర్షితులై వేమూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త ఉసా రాజేష్ సమక్షంలో,కొల్లూరు మండల అధ్యక్షులు బొందలపాటి చలమయ్య ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు.పార్టీలో చేరినగొల్లపూడి శ్రీనివాసరావు,తోట రాంబాబు,గొల్లపూడి శివ ప్రసాద్,తోట లక్ష్మీనారాయణ,తోట సుబ్రహ్మణ్యం,కొర్ల భాగ్యరాజ్,బర్మా వెంకటేశ్వరావు,రేపల్లె శ్రీనివాసరావుకు రాజేష్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలుకుతూ హృదయ పూర్వక అభనందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ బలపరిచిన ఉమ్మడి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.

## ప్రశాంతంగా ఉన్న పట్టణంలో అలజడులు సృష్టించవద్దు



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రశాంతంగా ఉన్న పట్టణంలో రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మంచి వాతావరణాన్ని చెడగొట్టే అనాలోచిత ఆలోచనను విరమించుకోవాలని మున్సిపల్ వైస్ చైర్మన్ తూనుగుంట్ల కాశి విశ్వనాధ్ గుప్తా హితవు పలికారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాజకీయాలను కలుషితం చేయాలనే ఉద్దేశంతో అనేక రకాలుగా అవాస్తవాలను జనసేన పట్టణ అధ్యక్షులు ప్రచారం చేస్తున్నారని ఐదు సంవత్సరాల నుంచి పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి ప్రత్యక్షంగా చూస్తూ కూడా అవాస్తవాలు మాట్లాడటం ఆయన అవివేకానికి నిదర్శనం అన్నారు. ఓల్డ్ టౌన్ ను గోల్డ్ టౌన్ గా మార్చడానికి రాజ్యసభ సభ్యుల మోపిదేవి వెంకటరమణారావు చేసిన కృషి అభివృద్ధి దీనికి నిదర్శనం అన్నారు. దశబ్దాల కాలం నుంచి అంకమ్మ చెట్టు వద్ద నుంచి మసీదు వరకు ఇరుకు రోడ్డులో ప్రయాణం చేసే వారని ఆ సంగతి జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులకు తెలిసి కూడా ప్రస్తుతం విశాలమైన రహదారిపై ప్రయాణం చేస్తూ అవాస్తవాలు మాట్లాడి రాజకీయంగా ఎదగాలనుకోవడం అతని అవివేకానికి నిదర్శనం అన్నారు. రహదారి విస్తరణలో భాగంగా శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం కొంత భాగం రోడ్డుకు వదిలేయాలని కమిటీ సభ్యులను ఆర్యవైశ్య నాయకులను భక్తులను అందరినీ అడిగి వారి నిర్ణయంతో నూతన దేవాలయం నిర్మించుకోవడానికి రాజ్యసభ సభ్యులు మోపిదేవి 25 లక్షల రూపాయల నిధులు కేటాయించారని తద్వారా నూతన దేవస్థానం కూడా ఏర్పాటు చేసిన సంగతి తెలుసుకోవాలని కోరారు. ఇటీవల కాలంలో పట్టణంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు కళ్ళకు కనపడుతున్న రాజకీయ లబ్ధి కోసం అసత్యపు ప్రచారాలను మానుకోవాలని ప్రజలు ఇలాంటి వారిని ఖండించాలని కోరారు. ప్రజలందరూ వైసీపీ ప్రభుత్వం ప్రత్యక్షంగా పరోక్షంగా ఏ విధంగా పార్టీలకతీతంగా సేవ చేస్తుందో గమనించాలని వైస్ చైర్మన్ కోరారు.

## అభివృద్ధిపై చర్చకు రండి వేదిక మీరైనా చూడండి లేక మేమైనా ఏర్పాటు చేస్తాం



రేపల్లె, మేజర్‌న్యూస్: పట్టణంలో అభివృ ద్ధిపై జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు చేస్తు న్న ఆరోపణలు అర్థరహితమని మున్సిపల్ వైస్ చైర్మన్ గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్ ఆరోపించారు. శుక్రవారం ఆయన విలేక రులతో మాట్లాడుతూ దశాబ్దాల కాలం నుంచి పట్టణం అభివృద్ధి పదానికి ఆమడ దూరంలో ఉందని కానీ వైయస్సార్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ప్రస్తుత రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు పట్టణంలో వందల కోట్ల రూపాయలను ఖర్చు చేసి అభివృద్ధి చేసిన సంగతి జనసేన నాయకులు తెలుసుకుంటే సరిపోతుంద న్నారు. పట్టణం ఎవరి హయాంలో అభివృ ద్ధి చెందిం దో ప్రజలకు తెలుసని ఏమైనా చర్చకు వస్తామంటే మేము సిద్ధంగా ఉన్నామని వేదికను వారు ఏర్పాటు చేసిన సరే లేక మమ్మల్ని ఏర్పాటు చేయ మన్న చేస్తామని ప్రశాంత్ సవాల్ విసిరారు. ఇటీవల జనసేన పట్టణ అధ్యక్షులు అచ్యుత్సా హంతో రాష్ట్ర ప్రభుత్వానికి పురపాలక సంఘానికి సంబం ధంలేని సంఘటనల పై ఆరోపణలు చేయడం తగదన్నారు. అంకమ్మ చెట్టు వద్ద జాతీయ రహదా రులకు సంబంధి ంచిన గుంటను రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేకపోయినా తనకు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడడం అతని అవివేకానికి నిదర్శనం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో ఉంటే పట్టణంలో వందల కోట్లతో అభివృద్ధి పనులు చేసేమని ఈ గుంట పూడ్చలేమా అన్న సంగతి కూడా గుర్తించాలన్నా రు. అంకమ్మ చెట్టు వద్ద నుంచి పేటేరు వరకు రహదారి విస్తరణ నిమిత్తం 22 కోట్లు మంజూరు కాగా వైసిపి వ్యతిరేకులు పిటిషన్ పెట్టి ఆ రహదారిని పనులను ప్రారంభించకుండా అడ్డుపడ్డారని తెలిపారు. అంకమ్మ చెట్టు తుమ్మల రహదారి విస్తరణ పనులు వేగవంతంగా జరుగు తున్నాయి అన్న సంగతి వారికి జ్ఞానం ఉంటే తెలుస్తుందన్నారు. రేపల్లె లో దశాబ్దాల కాలం నుంచి పరిష్కారం కాకుండా ఉన్న ఎన్నో పనులను మోపిదేవి చొరవతో పూర్తిచేశామని ఆధారాలు కావాలి అంటే పట్ట ణంలో తిరిగితే వారికి తెలుస్తుందని హితవు పలికారు. దేవాలయాలను నిర్మించడమే కానీ పడగొట్టడం మా సంస్కృతి కాదని అంత కర్మ మాకు పట్టలేదన్నారు. సీఎం సహాయ నిధి చెక్కులను రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో అందించనంత విధంగా రేపల్లె నియోజకవర్గంలో మోపిదేవి అందించారని గతంలో పది ఇరవై వేలు చెక్కులు వస్తే ప్రస్తుతం 25 లక్షల రూపాయల చెక్కులు కూడా అందించిన ఘనత వైసిపి ప్రభుత్వాన్ని ది ఎంపి మోపిదేవి దేనని గుర్తు చేశారు. ఆరోపణలు చేసే ముందు పూర్తి సమాచారం తెలుసుకుంటే వారికి అర్థమవుతుందన్నారు. ఇప్ప టికైనా గమనించి రాజకీయ ఎదుగుదలకు అవాస్తవా లను ప్రకటించటం కంటే వాస్తవాలను తెలుసుకొని మాట్లాడాలని లేనిపక్షంలో రాజకీయ ఎదుగుదల అంత సాధ్యం కాదన్నారు.

## చేనేత నాయకుడు వెంకట్రావు మృతి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ప్రముఖ చేనేత నేత తేలప్రోలు వెంకట్రావు(70)అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. మృతుడు తేలప్రోలు వెంకట్రావు అద్దేపల్లి చేనేత సహకార సంఘ ఉపాధ్యక్షులుగా రెండు పర్యా యాలు పనిచేశారు.ఆ సమయంలో చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి ఆయన శక్తి వంచన లేకుండా కృషి చేశారని పలువురు నేతన్నలు తెలిపారు. వెంకట్రా వుకు భార్య,ముగ్గురు కుమారులున్నారు .కొన్నిపాటి భాస్కరరావు,కొన్నిపాటి లోకానంద్,కొన్నిపాటి వీరమోహన రావు,చలపతిరావు, మాజీ చేనేత సంఘం అధ్యక్షురాలు తిరువీధుల రాధాదేవి,తిరువీధుల శ్రీధర్, పలువురు చేనేతసహకార సంఘ సభ్యులు,బంధువులు ఆయన మృతదేహాన్ని సం దర్శించి, పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

## బడుగు బలహీన వర్గాల ప్రజా నాయకులు సర్దార్ గౌతు లచ్చన్న



రేపల్లె, మేజర్‌న్యూస్: స్వాతంత్ర సమరయోధులు సికొల్లు ముద్దుబిడ్డ సర్దార్ గౌత లచ్చన్న ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగవలసిన అవసరం ఎంతైనా ఉందని రేపల్లె వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఈవూరు గణేష్ అన్నారు. శుక్రవారం సర్దార్ గౌతు లచ్చన్న వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ గణేష్ మాట్లాడుతూ సమాజానికి ఏదో చేయాలని ఆకాంక్ష, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడాలని కృత నిశ్చయం, సమస్యలపై ధైర్యంగా పోరాడే తత్వం, అన్నిటిని మించి మానవత్వంమూర్తిభవించిన వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి లచ్చన్న అని అన్నారు. సామాజిక పరిణామాల వారధి, అనేక ఉద్యమాల కలబోత, అనేక తిరుగుబాట్ల ప్రతినిధి, రెప్పలు పైకెత్తి ప్రపంచాన్ని ప్రశ్నించిన అనేక కళ్ళలోంచి దూసుకొచ్చిన జ్వాలా కిరటం గౌడ జాతి సింహం సర్దార్ గౌతు లచ్చన్న అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి కోసమే టీడీపీలో చేరా



పామూరు, మేజర్ న్యూస్ : తన మీద నమ్మకం ఉంచి గ్రామాన్ని అభివృద్ధి చేస్తాడు అన్న ఆకాంక్షతో సర్పంచిగా ఎన్నుకోబడిన గ్రామస్తులకు భవిష్యత్తులో న్యాయం చేకూర్చాలనే ఉద్దేశంతో తాను తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందని తూర్పు కోడిగుడ్లపాడు సర్పంచ్ దారపనేని కొండబాబు అన్నారు. కొండబాబు వైసీపీ నుంచి టిడిపిలో చేరిన సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం టిడిపి కార్యాలయంలో సత్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. రానున్న ఎన్నికల్లో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించి గ్రామ అభివృద్ధి పనులను మరింత బలోపేతం చేయడంతో పాటు టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు నేతృత్వంలో రానున్న ఎన్నికల్లో పనిచే యడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగళూరు), పువ్వాడి రామారావు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, షేక్. గౌస్ బాషా, బైరెడ్డి జయరామిరెడ్డి, బొల్లా నరసింహారావు, సయ్యద్ అమీర్ బాబు, యిర్రి కోటిరెడ్డి, గోళ్ళ వెంకటేశ్వర్లు, తిరివీధి చంద్రశేఖర్,యారవ ప్రసాద్ రెడ్డి, మద్దిశెట్టి రమాదేవి, డివి. మనోహర్, చావా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ చేసిన అభివృద్ధిపై విమర్శించే హక్కు జనసేనకు లేదు

రేపల్లె మేజర్ న్యూస్: పట్టణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిపై విమర్శించే హక్కు జనసేన పార్టీ నాయకులకు లేదని వైఎస్సార్ పార్టీ పట్టణ అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణమూర్తి అన్నారు.శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పట్ల విమర్శనాత్మకంగా మాట్లాడటం అవివేకమన్నారు. నాయకునిగా ఎదగాలనుకుంటే అసత్య కథనాలు కాకుండా, వాస్తవాలను వెలుగులోనికి తీసి మాట్లాడాలని హితవు పలికారు. పట్టణంలోని అంకమ్మ చెట్టు సెంటర్ వద్ద ఉన్న కల్వర్టు నిర్మించలేని వాళ్ళు రాజధాని నిర్మిస్తారా అని మాట్లాడటాన్ని ఖండించారు. కల్వర్టు నిర్మాణం రాష్ట్ర ప్రభుత్వ చేతుల్లో లేదని నేషనల్ హైవే



అథారిటీస్ వారికి సంబంధించిన విషయమని గుర్తు చేశారు. పట్టణంలోని సాయిబాబా గుడి నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని చెప్పారు. ఈ విషయంలో పూజారిని బెదిరింపులకు గురి చేసామని మాట్లాడటం సిగ్గుచేటన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వ హయాంలో వీరబ్రహ్మేంద్రస్వామి గుడిని రోడ్డు వైండింగ్లో పడగొట్టిన టిడిపి పాలకులు పునర్నిర్మించలేకపోయారని దానిని కూడా తాము అధికారంలోనికి వచ్చిన తర్వాత నిర్మించామని గుర్తు చేశారు. వాస్తవాలను గమనించి మీడియా సమావేశాలు ఏర్పాటు చేయాలి కానీ అవాస్తవాలను ప్రచారం చేయకూడదన్నారు. తాము చేసిన అభివృద్ధిపై విమర్శలు చేస్తూ ప్రత్యర్థులు గెలిపించాలని కోరడం అవివేకమన్నారు.అభివృద్ధిపై తమతో చర్చించేందుకు సిద్ధమేనా అని ప్రశ్నించారు. వాస్తవాలను తెలుసుకొని మాట్లాడాలని కోరారు నాయకునిగా ఎదగాలనుకునే మహేష్ పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని మాట్లాడితే ప్రజలు హర్షిస్తారని హితవు పలికారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్ జి ప్రశాంత్ కుమార్,తూనుగుంట్ల కాశీ విశ్వనాథ గుప్తా, కౌన్సిలర్ చదలవాడ శ్రీనివాసరావు, వైయస్సార్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ రెడ్డి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# సర్దార్ గౌతు లచ్చన్నకు టీడీపీ ఘన నివాళులు

రేపల్లె, మేజర్‌న్యూస్: సర్దార్ గౌతు లచ్చన్న సేవలు నేటి యువతరానికి స్ఫూర్తిదాయకం అని స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ అన్నారు. సర్దార్ గౌత లచ్చన్న వర్ధంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. శాసనసభ్యులు గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తర్వాత సర్దార్ బిరుదు పొందిన గొప్ప వ్యక్తి గౌతు లచ్చన్న అని చెప్పారు. అంతటి మహోన్నత బిరుదు పొద్దున లచ్చన్న సేవలు అభినందనీయమని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం, ఎంతో కృషి చేశారని కొనియాడారు. దేశ స్వాతంత్ర సమరంలో తనదైన శైలిలో జాతీయ నాయకులతో కలిసి పనిచేశారని గుర్తు చేశారు. లచ్చన్న సేవలు నేటి యువతరానికి



స్ఫూర్తిదాయకం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు (జి.ఎస్) పంతాన్ని మురళీధర్ రావు, జివి నాగేశ్వరరావు, వెనిగళ్ళ సుబ్రహ్మణ్యం, ధర్మతేజ, రాష్ట్ర సర్పంచుల పోరం అధ్యక్షులు చిలకలపూడి పాపారావు, తాత ఏడుకొండలు, కొలసాని రాము, కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు, జి.పి. రామారావు తదితరులు పాల్గొన్నారు.

## వెర్బ్ టెన్స్ పై ప్రదర్శన కార్యక్రమం

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండలంలోని ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు వెర్బ్ టెన్స్ పై ఎగ్జిబిషన్ నిర్వహించడం జరిగిందని ఆంగ్లోపాధ్యాయులు తెలిపారు.విద్యార్థులకు భాషా వ్యక్తీకరణ నేటి పోటీ ప్రపంచంలో అవసరం,విద్యార్థులు ఆంగ్లంలో రాయడానికి మాట్లాడడానికి ప్రధానంగా వెర్బ్ టెన్స్ యొక్క ఆవశ్యకత ఎంతైనా ఉందని గ్రహించిన పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు పి హరికృష్ణ ఈ వెబ్ టెన్స్ ఎగ్జిబిషన్లో నిర్వహించారు.విద్యార్థులకు వెర్బ్టెన్స్ ను వినూత్న రీతిలో బోధించారు.మరియు ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి దేవరాజు ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి పలు




ప్రైవేట్ విద్యాసంస్థల ఉపాధ్యాయులు విచ్చేసి విద్యార్థుల ప్రదర్శనను వీక్షించారు.ఈ కార్యక్రమాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాచర్ల మోహన్ రావు పర్యవేక్షించారు. విద్యార్థులకు ఎంతో అవసరం అయినా ఈ వెబ్ టెన్స్ ను నిర్వహించిన పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు పి హరికృష్ణ ను పలువురు అభినందించారు.

## వైద్యఖర్చులకు మాజీ ఎమ్మెల్యే కదిరిబాబురావు చేయూత

సిఎస్ పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన గొంట్లపాపయ్య గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా వైద్యఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయలను కనిగిరి మాజీఎమ్మెల్యే కదిరిబాబురావు ఆర్థిక సహాయం అందజేశారు.అదేవిధంగా మెరుగైన చికిత్స కోసం బసవతారకం వైద్యశాలకు సిఫార్సు చేస్తానని పాపయ్య కుటుంబసభ్యులకు తెలిపారు.ఈకార్యక్రమంలో సర్ప



ంచ్ షేక్ ఖాదరబీబుజ్జి ,కనిగిరి మున్సిపల్ కౌన్సిలర్ రామనబోయినశ్రీనివాస్ ,మునగల వెంకటేశ్వరరెడ్డి,దుగ్గిరెడ్డి జయరెడ్డి ,గోనుచంద్రశేఖర్ రెడ్డి ,తోటశ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## 20 కుటుంబాలు టీడీపీలో చేరిక



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మంగమూరు గ్రామానికి చెందిన 20 కుటుంబాలు వారు వైసీపీని వీడి టిడిపిలో చేరారు. శుక్రవారం ఒంగోలులోని సంతనూతలపాడు నియోజకవర్గం టిడిపి కార్యాలయంలో వారిని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బియన్ విజయ కుమార్ పార్టీ కండువాలు కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. వారు గ్రామ టిడిపి అధ్యక్షులు అబ్బూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు అబ్బూరి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు అబ్బూరి నారాయణ, కొండసింగ్ రాజు, కందుల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## అన్నం వారి ఓణీల వేడుకలో అన్నం సతీష్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్ట ణం అన్నం సతీష్ ప్రభాకర్ కాపు కళ్యాణ్ మండపం నందు అన్నం నరేష్ - ప్రసన్న కుమారె అర్షియా సాన్వి నూతన వస్త్ర బహూకరణ ఓణీల వేడుక కార్యక్ర మాని కి హాజరైన మాజీ ఎమ్మెల్సీ బిజెపి నాయ కుడు అన్నం సతీష్ ప్రభాకర్, తోట నవీన్.

# సాయిబాబా గుడి నిర్మాణం పై అసత్య ఆరోపణలు తగవు

రేపల్లె, మేజర్‌న్యూస్: పట్టణంలోని అంకమ్మ చెట్టు వద్ద గల సాయిబాబా గుడి నిర్మాణంపై జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు అవాస్తవాలను మాట్లాడి రాజకీయ లబ్ధి పొందాలని చూడడం ప్రజలు గమనిస్తున్నారని మూడో వార్డు కౌన్సిలర్ చదలవాడ శ్రీనివాసరావు దుయ్యబట్టారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రహదారి విస్తరణలో భాగంగా పురాతనమైన సాయిబాబా మందిరాన్ని తీసివేసి దాని స్థానంలో నూతన గుడిని నిర్మించుకుందామని రాజ్య సభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు పూజారిని కమిటీ సభ్యులను భక్తులను అందరితో మాట్లాడి తొలగించామని తొలగించే సమయంలో అమ్మవారి ట్రస్టు సాంబశివరావు వారి శిష్య బృందం సాయిబాబా నామాకీర్తన జరిగించిన తరువాత విగ్రహాలను తొలగించి వేరే గుడిలో ఏర్పాటు చేశారని ఈ సంగతి తెలుసుకోవాలని సూచించారు. పట్టణంలో ఏ పని చేయడానికి అయినా ఎంపీ మోపిదేవి అందరి సూచనలు సలహాలతో ముందుకు సాగుతారు అన్న సంగతి జనసేన నాయకులు గుర్తించాలని హితవు పలికారు. పుష్కరాల సందర్భంగా నేతాజీ స్కూల్ ప్రక్కన పోతులూరి వీరబ్రహ్మం గుడిని కూల్చివేశారని ఆ గుడిని వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్మించిన సంగతి గుర్తుంచుకోవాలని కోరారు అదే క్రమంలో స్కూలు ప్రాంగణంలో ఉన్న పాత భవనాన్ని కూల్చివేశారని అంతేకాకుండా ప్రక్కన ఐదు కుటుంబాల వారు జీవనం సాగిస్తుంటే వారి గృహాలు కూల్చడంతో వారు రోడ్డున పడ్డారని వారికి కూడా వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఫ్లాట్లు కేటాయిం చామని ఆధారాలు కావాలం టే లబ్ధిదారులను ఆ గుడిలో పూజలు నిర్వహిస్తున్న వారిని అడిగితే తెలుస్తుంది అన్నారు. తన రాజకీయ ఎదుగుదల కోసం గుడి పూజారిపై అబద్ధాలు చెబుతూ పూజారులను బెదిరించారని జనసేన పట్టణ అధ్యక్షులు ఆరోపించడం ఆయన అవివేకానికి నిదర్శ నం అన్నారు. అవాస్తవాలను వాస్తవాలుగా చూపిం చడం వీరికి వెన్నతో పెట్టిన విద్యని అంతేకాకుండా మేలు చేసిన వారిని విమర్శించడం వీరికే తగునన్నారు. ఈ విధంగా రాజకీయంగా ఎదగాలనుకోవడం వీరి రాజకీయ ఎదుగుదలకు అడ్డుబండలను వారే వేసు కుంటున్నారని మూసుకుపోయిన కళ్ళు తెరుచు కుం టే రహదారులు సక్రమంగా కనపడతాయని ఎద్దేవ చేశారు. గుడి నిర్మాణానికి భూమి పూజ చేయడానికి ఎన్నికల నిబంధనలు అడ్డుగా ఉన్నాయని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు ప్రభుత్వ నిధు లు సొంత నిధులు కేటాయించి ఇంకా కొందరి దాతల సహకారంతో సుందరమైన గుడిగా నిర్మించు కోవడానికి ప్రణాళికలను కూడా సిద్ధం చేశామని ఈ విషయాలు పెద్దలను అడిగితే తెలుస్తాయి కానీ అక్కడ గుంటను చూస్తే ఏం తెలుస్తుందని ఇప్పటికైనా గమనించి అవాస్తవాలను ప్రచారం చేయడం మానుకో వాలని హితవు పలికారు.

## మరోసారి ఆదరించండి....
# అభివృద్ధి చేసి చూపిస్తా: ఉగ్ర

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్ద గొల్లపల్లి, కిష్టంపల్లి పంచాయతీలో మన ఊరు-మన ఉగ్ర ఇంటింటికి తెలుగుదేశం శంఖారావం సూపర్ సిక్స్ కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షుడు సానికొన్న తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ



ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మన సొంత మండలం నుంచి కనిగిరి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నాను మరోసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తానని ఇంటింటికి తిరిగి శంఖారావం సూపర్ సిక్స్ పథకాలను తెలియజేయడం జరిగింది. గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎవరు చేయని అభివృద్ధిని చేసి చూపించానని మరలా నాకు అవకాశం ఇస్తే నా వంతు కృషి చేసి



చూపిస్తానని హనుమంతునిపాడు మండలం నుంచి అత్యధిక మెజార్టీగా ఓట్లు వేసి వేయించి గెలిపించాలని తెలియజేశారు. కష్టపడిన ప్రతి ఒక్కరికి ఫలితం ఉంటుందని గ్రామాల్లో గ్రూపు రాజకీయాలు చేయకుండా కలసి ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. కూటమి ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంల మండల తెలుగుదేశం నాయకులు, కస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతిరెడ్డి, గాయం రామిరెడ్డి, ఉడుముల వెంకట సుబ్బారెడ్డి, కందుల వెంకట సుబ్బారెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, కోటపాటి శేషయ్య, తాతపూడి బుజ్జి, సుమిత్ర తిరుపతిరెడ్డి, కత్తి కిషోర్, కత్తి అజయ్, సుంకి శాల కృపయ్య, ఉస్తెల బెంజిమెన్, కిష్టంపల్లి గ్రామ



తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సూ రపు రెడ్డి రామలింగారెడ్డి, చింతలచెరువు శ్రీనివాసులు రెడ్డి, కొమ్మర్ల అచ్చయ్య ఆచారి, తాతిరెడ్డి తిరుపతిరెడ్డి, చింతలచెరువు వెంకటేశ్వర రెడ్డి, కండ్లకుంట తిరుపతయ్య, చింతగుంట్ల ప్రభుదాసు, చింతగుంట్ల ఏబేలు, కోల చిన్నయ్య, కోలా దేవదాస్, కోల రాజ్ కుమార్, కోలా కృపయ్య, చింతగుంట్ల రవి, గూడూరి జ్యోతి బాబు, తుమ్మల మాలకొండయ్య, తదితర తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేను మీ వాడిని గెలిపించండి

చీరాల రూరల్, మేజర్ న్యూస్: నేను మీ వాడిగా నిరంతరం మీ సేవ కోసం వస్తున్నాను నన్ను గెలిపించి ఆధరించడం అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబు అన్నారు. స్థానిక 1వ వార్డులో శుక్రవారం కరణం వెంకటేష్‌బాబు నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి, సంక్షేమ పథకాల పత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్‌బాబు ప్రజలతో మాటా ్లడుతూ నన్ను ఎమ్మెల్యేగా, నందిగం సురేష్‌ను బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా, వైయస్ జగన్మోహనరెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లి రామకృష్ణ, మల్ల వైష్ణవి, మల్లి హరీష్‌కుమార్, కట్ట దివాకర్, అమర్తపూడి రాజేష్, ముంగా నాగరాజు, పోలాచిబాబు, బొమ్మల ఆనంద్, కటారి వెంకటేష్, మల్లి రాకేష్, నల్లబోతుల డానీ, రాగాల రేవంత్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# ఇంటూరికి పెరుగుతున్న పొలిటికల్ గ్రాఫ్

**- నాగేశ్వరరావు కోసం కదిలొచ్చిన పోట్లూరు**
**- అభిమాన నేతకు అడుగడుగునా నీరాజనం**
**- నియోజకవర్గం వ్యాప్తంగా భారీగా చేరికలు**



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గంలో ఇంటూరి నాగేశ్వరరావు పొలిటికల్ గ్రాఫ్‌రోజురోజుకు పెరుగుతుంది. నియోజవ కర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్న ఆయన సమక్షంలోభారీగా తెలుగుదేశం పార్టీలో అనేక మంది చేరుతున్నారు. గుడ్లూరు మండలం పోట్లూరు గ్రామంలో కందుకూరు నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావుకు ఘనస్వాగతం లభించింది. వందలమంది గ్రామస్తులు, వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన నేతలు, కార్యకర్తలు నాగేశ్వరరావుకు నీరాజనాలు పలుకుతూ తెట్టురోడ్డు నుంచి పొట్లూరు గ్రామం వరకు ర్యాలీగా తీసుకువెళ్లారు. మూడు చోట్ల ఆలయాల్లో ఆయన చేత ప్రత్యేక పూజలు చేయించారు. తర్వాత గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ నాగేశ్వరరావు ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా 50 కి పైగా కుటుంబాలు నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరాయి. దక్షిరాజు గంగరాజు, రాము, నారంరాజు, కంపరాజు భాస్కర్ రాజు



ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున క్షత్రియులు పార్టీలోకి చేరారు. అలాగే పంచాయతీ వార్డు సభ్యురాలు బాట ధనమ్మ, పొట్లూరి నాగరాజు, చౌటూరి నాగరాజు ఆధ్వర్యంలో భారీగా ఎస్టీ కుటుంబాలు బీసీ కాలనీకి చెందిన మరికొందరు పసుపు కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ రాక్షస పాలన నుంచి మనల్ని మనం కాపాడుకోవడానికి సమయం వచ్చిందని, రాబోయే ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారికి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. రాబోయే ఉమ్మడి ప్రభుత్వంలో గ్రామంలో సమస్యలన్నీ తప్పక పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, పాతర్లపల్లి శ్రీనివాసరాజు,షేక్ రహంతుల్లా, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ఇన్నమూరి సుధాకర్, స్థానిక నాయకులు దక్షిరాజు నారంరాజు, మేడిదరాజు శ్రీనివాసరాజు, పూసపాటి సత్యనారాయణవర్మ ఉమ్మడిపోలు గోపి, చౌటూరి సుబ్బారావు, చిత్తారి మల్లికార్జున, మండల తెలుగు యువత అధ్యక్షుడు చెన్నారెడ్డి మహేష్, మద్దసాని శ్రీను, అయ్యప్ప, చిత్తారి శ్రీను, కారసాల శ్రీను, యర్రం శెట్టి వెంకటేశ్వర్లు, కారసాల బ్రహ్మయ్య, పారా జనార్ధన్, చెరుకూరి సూర్యనారాయణ, జాజుల కొండయ్య, వెంకటనరసింహం, మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పట్టణంలో.....**

కందుకూరు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో గోపాల్ నగర్ కు చెందిన దామచర్ల నరసింగరావు (పండు) వైసిపి పార్టీకి రాజీనామా చేసి కందుకూరు నియోజకవర్గ టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు



సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, నాయకులు గల్లా రాధాకృష్ణ కాకుమాని మాల్యాద్రి, పిరతల బాలాజీ, కాటా కిషోర్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

**టిడిపిలో చేరిన పెద్దపల్లెపాలెం వాసులు.....**

ఉలవపాడు మండలం కరేడు పంచాయతీలోని పెద్దపల్లెపాలెం గ్రామానికి చెందిన పలువురు వైసీపీని వీడి, కందుకూరు నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన పల్లెపాటి సుబ్రహ్మణ్యం, గొల్లపోతు గోపి, శ్రీను, వెంకట కృష్ణారావు, అశోక్, ఈశ్వర్, కొప్పాడి నాగేశ్వరరావు, ఏడుకొండలు, వెంకట కృష్ణారావు, పీత ఏడుకొండలు, నాయుడు రాఘవులు తదితరులుపార్టీలో చేరారు. గ్రామనాయకుడు గొల్లపోతు యానాది ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు కొప్పాడి స్వాములు, నాయుడు రాజు, కొక్కిలిగడ్డ నాంచార్లు పాల్గొన్నారు.

# టిడిపి తీర్థంపుచ్చుకున్న 100 వైసీపీ కుటుంబాలు





పొదిలి,మేజర్‌న్యూస్: మండలంలోని తలమల్ల,ఫిర్‌దౌస్‌నగర్‌కు చెందిన 100 వైసిపి కుటుంబాలు టిడిపి ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి,మాగుంట రాఘవరెడ్డి, కనిగిరి నియోజకవర్గ జనసేన పరిశీలకులు వరికూటి నాగరాజు సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వీరికి మాగుంట శ్రీనివాసరెడ్డి ,కందుల నారాయణ రెడ్డిలు పార్టీ కండువాలు కప్పి టిడిపి పార్టీలోకి ఆహ్వానించారు.రానున్న ఎన్నికల్లో పార్టీ అభ్యర్ధుల గెలుపు కోసం కష్టపడి పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో ఉప్పలపాడు మాజీ సర్పంచ్ ఉలవా గోపి,మాజీ జడ్పిటిసి కాటూరి పెద్దబాబు,మాజీ సర్పంచ్ కాటూరి చిన్నబాబు,టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్,రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి యలమంద,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ ,మండల టిడిపి అధ్యక్షులు మీగడ ఓబులరెడ్డి,పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్,జిల్లా కార్యదర్శి యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ గౌస్‌బాష, తానికొండ వెంకట్రావ్, కల్లూరి చిన్న సోమయ్య,చిన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, మందాటి పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు నారా చంద్రబాబునాయుడు పుట్టిన రోజు వేడుకలు

తాళ్ల రు, మేజర్ న్యూస్ :తాళ్లూరు లో గల తెలుగుదేశం పార్టీ ఆఫీస్ లో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నవ్యాంధ్ర నిర్మాత మన ప్రియతమ నాయకులు నారా చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు వేడుకలు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుచున్నది మండలంలోని తెలుగుదేశం పార్టీ పార్టీ కార్యాలయంలో 73 వసంతాలు పూర్తి చేసుకుని 74 వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న మన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు నవ్యాంధ్ర నిర్మాత నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా పార్టీ ఆఫీసులో కేక్ కట్ చేసే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది కార్యకర్తలు అభిమానులు ప్రతి ఒక్కరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ఎన్‌డిఏ కూటమితో సంక్షేమ రాజ్యం

**పంచాయితీలను నిర్వీయం చేసిన జగన్**
**రాష్ట్రవ్యాప్తంగా ఫలితాలలో వార్ వన్ సైడ్**
**వచ్చే ఐదేళ్లలో రాష్ట్రానికి కొత్త శోభ**
**రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉండాలంటే**
**టిడిపి అధికారంలోకి రావాలి: అనగాని**




నిజాంపట్నం, మేజర్ న్యూస్ : రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సీఎం జగన్మోహన్ రెడ్డి నియంతృత పాలన సాగించారని జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్డీఏ కూటమి అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రమైన నిజాంపట్నంలో ఎన్నికల ప్రచారాలలో భాగంగా జల్సా బజార్ లోని శ్రీరామ మందిరాన్ని ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనగానికి మహిళలు దారి పొడవునా పూలతో తప్పిట్లతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి టిడిపి నాయకులు కేసన రామకృష్ణ ప్రత్యేక శ్రద్ధ వహించారు. ఈసందర్భంగా అనగానిమాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉండాలంటే రానున్న ఎన్నికలలో టిడిపి జనసేన బిజెపి బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి అనగాని సత్యప్రసాద్‌కి, బాపట్ల పార్లమెంటు అభ్యర్థి టీ.కృష్ణప్రసాద్‌కి ఇరువురికి రెండు ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా కోసూరు వారిపాలెంలో పర్యటించి శ్రీరామ మందిరంలో పూజలు నిర్వహించారు. ఆముదాలపల్లి గ్రామంలో అనగాని పర్యటించారు. అక్కడ జడ్పిటిసి నర్రా సుబ్బయ్య, టిడిపి నాయకుడు మరక ముసలయ్య ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, వందల సంఖ్యలో తరలివచ్చి అనగాని జిందాబాద్ అంటూ నినాదాలతో ఆయనకు పూలతో సత్కరించారు. హ్యాట్రిక్ అనగాని అనే నినాదాలతో యువత బైక్ ర్యాలీలతో గ్రామంలో పర్యటించారు.

ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య, మండల పార్టీ అధ్యక్షుడు భోగి బోయిన వెంకట్ యాదవ్, పంతాని మురళీధర్ రావు, మరక ముసలయ్య, కొలసాని రాము, తాత ఏడుకొండలు, కుమార్ స్వామి, నాయుడు గోపి, రాష్ట్ర ఎస్సీసెల్ కార్యదర్శి దున్న సంగీతరావు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆక్ట్ ఫైబర్ నెట్ సేవలను ప్రారంభించిన ఏసిటి వైస్ ప్రెసిడెంట్ యుగంధర్ దువ్వూరి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆధునిక జీవనంలో ప్రతి ఒక్కరికి ఇంటర్ నెట్ తప్పనిసరైందని అట్రియా కన్వర్జెన్సు టెక్నాలజీ వైస్ ప్రెసిడెంట్ దువ్వూరి యుగంధర్ అన్నారు. ఇంటర్నెట్ రంగంలో దేశ వ్యాప్తంగా పేరుగాంచిన ఆక్ట్ ఫైబర్ నెట్ తమ సేవలను ఒంగోలు నగరానికి తీసుకువచ్చింది. వన్ గిగా స్పీడ్‌తో కూడిన ఆక్ట్ ఫైబర్ నెట్ సేవలను ఆయన ప్రారంభించారు. అనంతరం స్పీడ్ టెస్ట్ చేసి ధృవీకరించారు. ఒంగోలు నగరంలోని హొటల్లో సరోవర్‌లో శుక్రవారం జరిగిన ఆక్ట్ ఫైబర్ నెట్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిధిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఒంగోలు, ప్రకాశం జిల్లాలోని వివిధ రంగాల ప్రముఖులు, వ్యాపారవేత్తలు, కేబుల్‌సర్వీసెస్ యజమానులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యాక్టు డిజిటల్ బిజినెస్ హెడ్ సుబ్బారావు, ఏజిఎంలు ప్రసాదరెడ్డి, జునైద్‌లు పాల్గొన్నారు..

## ముత్తుముల సమక్షంలో వైసిపిని వీడి టీడీపీలో 60 కుటుంబాలు చేరిక



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో ముండ్లపాడు పంచాయతీలోని బురుజుపల్లె తాండాకు చెందిన 14వవార్డు మెంబర్ మూడో కులం మౌనికబాయ్‌తో సహా 60సుగాలి కుటుంబాలు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి టిడిపి కండువాలు కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు మండలంలో అశోక్‌రెడ్డికి అత్యధిక మెజార్టీ వచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపిని వీడి టిడిపిలో చేరిన మూడో కులం రామానాయక్, బాలానాయక్, ఇస్లావత్ కేశాలనాయక్, బుక్కే నారాయణ నాయక్, ఇస్లావత్ వెంకటేశ్వర నాయక్, నాగేశ్వర చిన్న నాయక్, గోపాల్ నాయక్, భాస్కర్ నాయక్, బాలస్వామి నాయక్, చంద్ర నాయక్, కృష్ణా నాయక్, భీమా నాయక్, శేఖర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు





# టిడిపికి పట్టం కట్టండి

**రాష్ట్రంతో పాటు ఒంగోలును అభివృద్ధి చేసుకుందాం**
**22వ డివిజన్‌లో దామచర్ల ఎన్నికల ప్రచారం**



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని 22వ డివిజన్ ఎన్డీయే కూటమి అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి మహిళలు, యువతతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. డివిజన్‌లో సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను అందజేసి తెదేపా అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమ పథకాల గురించి వివరించారు. చంద్రబాబు ఒక విజన్ ఉన్న నాయకుడని, రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు మళ్లీ సీఎం కావాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు అత్యవసరమన్నారు. ముందుగా ఈ డివిజన్ నందు ఏర్పాటు చేసిన వేదికలో వైసీపీకి చెందిన జడా సుజన్, జడా సుమన్, కుట్టుబోయిన మహేంద్రలు దామచర్ల సమక్షంలో టిడిపిలోకి వచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్, యువ నేత మాగుంట రాఘవరెడ్డి, టిడిపి నాయకులు పెద్దిరెడ్డి సూర్యప్రకాష్ రెడ్డి, మంత్రి శ్రీనివాసరావు, కామేపల్లి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరావు, జూటూరి కృష్ణ, పి. వెంకటేశ్వర్‌రెడ్డి, బండారు మాధవ్, డివిజన్ అధ్యక్షులు చేతరసి సుబ్రహ్మణ్యం, కుట్టుబోయిన మహేంద్ర, హరికృష్ణ, రాఘవేంద్ర, బొల్లినేని వాసు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వై.సి.పి యంపిటిసి టిడిపిలో చేరిక

**చందలూరు యం.పి.టి.సి టిడిపిలో చేరిక**
**దొనకొండ మండలం నుండి భారీగా టిడిపిలో చేరికలు**
**దారంవారిపాలెంకు చెందిన 15 కుటుంబాలు టిడిపిలో చేరిక**
**టిడిపికి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు**
**–డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి**




దర్శి మేజర్ న్యూస్ : నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ కి ప్రజలు బ్రహ్మ రధం పడుతున్నారని దర్శి ఎన్. డి. ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. నియోజకవర్గం పరిధిలో ని ఐదు మండలాల నుండి ప్రతి రోజు టిడిపి లోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి. దీని తో టిడిపి క్యాడర్ లో రోజు రోజు కి జోష్ పెరుగుతున్నది. దర్శి లోని టిడిపి - జనసేన - తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ నివాసంలో లలిత్ సాగర్ సమక్షంలో దొనకొండ గ్రామం నుంచి వీరపనేని వెంకన్న చౌదరి ఆధ్వర్యంలో మాదాల పోతురాజు, మాదాల కనకరాజు, బత్తుల నారాయణ, మారబోయిన అనంతలక్ష్మి అనుచరులు, 10 కుటుంబాలు వైసీపీ నుంచి టిడిపిలో చేరటం జరిగినది. ఈ కార్యక్రమంలో రాచగొర్ల వెంకటయ్య, పెద్దనపాలెం గాలయ్య, వల్లపునేని ఆది నారాయణ, విప్పర్ల శేషు పాల్గొన్నారు. అదేవిదంగా దర్శి మండలంలోని చందలూరు గ్రామానికి చెందిన వై.సి.పి యంపిటిసి ఆ పార్టీని వీడి శుక్రవారం గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. చందలూరు యంపిటిసి అందం సత్యనారాయణ టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.

ఆయన తోపాటు అందం సత్యం శెట్టినేని సత్య నారాయణ, శెట్టినేని శ్రీనివాస రావు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆమె భర్త డాక్టర్ లలిత్ సాగర్ ఆధ్వర్యంలో టిడిపి లో చేరారు. తాళ్లూరు మండలం లోని దారం వారి పాలెం కు చెందిన 15 కుటుంబాలు గొట్టిపాటి లక్ష్మి భర్త డాక్టర్ లలిత్ సాగర్ ఆధ్వర్యంలో టిడిపి లో చేరారు. దారం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వై. సి. పి నుండి టిడిపి లో చేరారు. మంచాల గిరి, మంచాల కృష్ణ రెడ్డి, సోము వెంకటేశ్వర రెడ్డి, యానాం చలపతి, దారం వెంకటేశ్వర రెడ్డి, దారం దశరధ రామిరెడ్డి, మారం అంజిరెడ్డి రెడ్డి, మంచాల రమణ రెడ్డి, పాలెం వెంకటేశ్వర రెడ్డి, మంచాల మల్లిఖార్జున రెడ్డి, పేరం బాల రామిరెడ్డి, పాలెం రత్న రెడ్డి, పేరం అంజిరెడ్డి, రావుల పల్లి రాజ, పాలెం రమణ రెడ్డి, పాలెం రామిరెడ్డి, సోము వెంకటేశ్వర రెడ్డి లు వైకాపా ను వీడి టిడిపి లో చేరారు. ఈ కార్యక్రమం లో మండల టిడిపి అధ్యక్షులు బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి, మానం రమేష్, శాగం కొండారెడ్డి, షేక్ బడే, నాగార్జున తదితరులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారికి గొట్టిపాటి లక్ష్మి టిడిపి కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి




వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడు రానున్న సార్వత్రిక ఎన్నికలలో సద్వినియోగపరుచుకోవాలని ఎంపీడీవో శేషగిరిరావు తెలియజేశారు.శుక్రవారం వేమూరు గ్రామంలో ఓటు హక్కు వినియోగంపై ర్యాలీ నిర్వహించారు. గ్రామపంచాయతీ నుంచి వేమూరు మెయిన్ రోడ్డు లో ర్యాలీ నిర్వహించి ఓటు విలువ గురించి వివరించారు.ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడుఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్లే కార్డులు చేతబూని ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, పలువురు ఓటర్లు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో దివ్యేష్ రెడ్డి



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: అభివృద్ధి చేసిన మా నాన్నను ఆదరించండి అంటూ మాజీ ఎమ్మెల్యే తనయుడు దివ్యేష్ రెడ్డి, ఎన్నికల ప్రచారంలో భాగంగా బేస్తవారిపేట మండలంలోని చెట్టిచర్ల, జెబికె పురం గ్రామాలలో తిరిగి గ్రామ ముఖ్య నాయకులను, గ్రామ పెద్దలను కలిసి జరగబోయే మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థిగా పోటీ చేయుచున్న ముత్తుముల అశోక్ రెడ్డికి, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న మాగుంట శ్రీనివాస రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అశోక్ రెడ్డి తనయుడు దివ్యేష్ రెడ్డి కోరారు.

## 15వ వార్డు ఇంటింటి ప్రచారంలో ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని 15వ వార్డు, మోడంపల్లె గ్రామంలో గిద్దలూరు ఎన్డీయే కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి సతీమణి పుష్పలీల ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాడు తెలుగుదేశం హయాంలో అశోక్ రెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేస్తూ టీడీపీ జనసేన బీజేపీ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో స్థానికంగా నివాసం ఉండే ముత్తుముల అశోక్ రెడ్డికి, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాగుంట శ్రీనివాసరెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో గీత



రాచర్ల, మేజర్‌న్యూస్: అభివృద్ధి చేసిన మా అన్నను ఆదరించండి అంటూ మాజీ ఎమ్మెల్యే సోదరి గీత, ఎన్నికల ప్రచారంలో భాగంగా రాచర్ల మండలంలోని పలుగుంటిపల్లి గ్రామంలో తిరిగి గ్రామ ఇంటింటికి తిరిగి కలిసి జరగబోయే మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థిగా పోటీ చేయుచున్న ముత్తుముల అశోక్ రెడ్డికి, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న మాగుంట శ్రీనివాస రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అశోక్ రెడ్డి సోదరి గీత కోరారు.

# జగనన్నను ముఖ్యమంత్రి ని చేసుకుందాం: మోపిదేవి







రేపల్లె, మేజర్‌న్యూస్: పేద ప్రజల కష్టాలను తీర్చేందుకు నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని రెండో పర్యాయం ముఖ్యమంత్రి చేసుకునేందుకు ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు కోరారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా రేపల్లె మండలం ఉప్పూడి అరవపల్లి పెనుమూడి పంచాయతీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలందరికీ అభివాదాలు చేస్తూ రోడ్డుషో సాగించారు. అనంతరం మోపిదేవి మాట్లాడుతూ పరిపాలనలో సంస్కరణలను తీసుకువచ్చి పేద ప్రజల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ వారి ఆర్థిక రాజకీయ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు కడుపు ఉబ్బరం తో బాధపడుతున్నాయని ఎద్దేవ చేశారు. బస్సు యాత్రకు ప్రజల నుండి వస్తున్న స్పందనను చూసి తట్టుకోలేక ఓటమిని అంగీకరించి ప్రతిపక్షాలు అధికార పక్షం పై బురద జల్లేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తుందని అందులో భాగంగానే వాలం టీర్లపై అసత్య ఆరోపణలు చేసి ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేపించిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కిందన్నారు. తద్వారా ప్రతి నెల ఇంటి వద్దకు తీసుకువస్తున్న పెన్షన్‌ను చంద్రబాబు పిర్యాదు వల్ల సచివాలయాల వద్ద రోజుల తంబడి పడి కాపులు కాయవలసిన పరిస్థితి నెలకొని ఉందని కొందరు వృద్ధు లైతే ప్రాణాలను కూడా కోల్పోయారని ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కూటమి అభ్య ర్థులను చిత్తుచిత్తుగా ఓడించేందుకు ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని కోరారు. కల్లబొల్లి మాటలతో మోసపు వాగ్దానాలతో చంద్రబాబు నాయుడు మిత్ర బృందం ప్రచారాలు చేస్తూ ప్రజలను మరోసారి మభ్య పెట్టేం దుకు ప్రయత్నాలు చేస్తున్నారని ప్రజలు వారి నమ్మే పరిస్థితులు లేరని మోపిదేవి అన్నారు. రేపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఈవూరు గణేష్ ను బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి నందిగం సురేష్ ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఈవూరు గణేష్ మాట్లాడుతూ పేద ప్రజల కోసం పరితపిస్తున్న ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దొరకడం మన అదృష్టం అని అలాంటి వ్యక్తిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవ డానికి మనం అందరం ఏకతాటి పైకి వచ్చి పేద ప్రజల ముఖ్యమంత్రిని గెలిపించుకుందామని డాక్టర్ కోరారు ప్రతి గ్రామంలో సంక్షేమ పథకాలు అందనివారు అంటూ ఎవరూ లేరని ఎదుటి వ్యక్తి మేలు చేస్తే అతనికి మేలు చేసే వరకు ఆంధ్రప్రదేశ్ ప్రజలు నిద్రపోరని అలాంటి మేలు చేసిన జగన్మోహన్ రెడ్డిని గెలిపించు కునేందుకు రాష్ట్ర ప్రజలు తహతహలాడుతున్నారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు అడపా శేషు, బాపట్ల జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జున రవు, యువ నాయకులు మోపిదేవి రాజీవ్, డాక్టర్ ఈవూరు సృజన్, మండల పరిషత్ అధ్యక్షులు పెనుమాల సుశీల, మేడికొండ సుధాకర్ చంద్రహాసన్, మండల వైయస్సార్ పార్టీ కన్వీ నర్ గాదె వెంకయ్యబాబు, భానుకోటి, సర్పంచులు గుజ్జర్లమూ డి విజయ ఇమ్మానుయేల్, లోయ బాబు నాంచా ర య్య, దారం విజయ్, నియోజవర్గ సర్పంచ్ ల ఫోరం కన్వీనర్ మండలి అంజయ్య, ఎంపీటీసీలు వైయ స్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ పార్టీ ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థుల విజయం కోరుతూ ప్రచారం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గ తెలుగుదేశం,బిజెపి,జనసేన ఉమ్మడి శాసనసభ అభ్యర్థి గా మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, పార్లమెంట్ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణప్రసాద్ ల విజయం కోరుతూ గ్రామంలోని తెలుగుదేశం,బిజెపి, జనసేన పార్టీ నాయకులు భట్టిప్రోలులో 16వ రోజైన శుక్రవారం అద్దేపల్లి ఒకటవ వార్డులో మరియు పరిసర ప్రాంతాలలో,భట్టిప్రోలు గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ కరపత్రాలను ఓటర్లకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించడం,గాడి తప్పిన రాష్ట్రాన్ని మళ్ళీ బాగు చేయాలంటే కూటమి ప్రభుత్వం ఏర్పడేందుకు సహకరించాలని కోరారు.తుఫాను ప్రభావంతో డిసెంబర్ నెలలో నష్టపోయిన రైతులకు నేటి వరకు నష్టపరిహారం అందలేదన్నారు.డ్వాక్రా పొదుపు సంఘాల మహిళలకు చేయూతనిధులు కూడా అందలేదని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు.ఈనెల 22న మాజీమంత్రి ఆనందబాబు నామినేషన్ వేయ నున్నారని ఆ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరు కావాలని సాయిబాబా కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు డొక్కు శ్రీనివాసరావులు,యడ్ల జయశీలరావు, కంభం సుధీర్,అదిన తాండవ కృష్ణ,ఇర్ఫాన్ బేగ్,కొతరపు శివ నాగేశ్వరరావు,ఇంతియాజ్,కుందేటి కోట్లు,కనపర్తి రమేష్, పోకూరి సురేంద్ర,వేల్పూరి వెంకట్రావు,లంకా ప్రసాద్, బలిజేపల్లి అర్జునరావు,పద్మజా సుబ్బు,శంషుద్దీన్, యార్లగడ్డ పాండురంగారావు,పునుగుపాటిపున్నారావు,ఆదిన బసవన్నయ్య ఇంతియాజ్,కుక్కల గోపి,బడుగు సాంబ శివుడు తదితర పార్టీ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## నా మద్దతు ఆమంచికే: శ్రీనివాస్ పందిళ్ళపల్లి

వేటపాలెం, మేజర్‌న్యూస్: చీరాల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆమంచి కృష్ణమోహన్ శుక్రవారం ఉదయం వేటపాలెం మండలం పందిళ్లపల్లి పంచాయతీ మాజీ సర్పంచ్ గౌరాబాత్తుని శ్రీనివాసరావు ఇంటికి వెళ్లి వారి సంపూర్ణ మద్దతు కావాలని కోరటం జరిగింది. అనేక సమస్యల గురించి సుదీర్ఘ చర్చల అనంతరం శ్రీనివాసరావు తన మద్దతు ప్రకటించారు. అంతేకాకుండా చీరాల నియోజకవర్గ పరిధిలో చేనేత సమస్యల మీద చేనేత అభివృద్ధి మీద పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఆమంచి తెలియజే శారు. ఈ కార్యక్రమంలో బండ్ల బాబు, యారాసు అరుణ్ బాబు, కొలుకుల వెంకటేష్, దేవన సుబ్బారావు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయం వద్ద వాహన తనిఖీలు



వేటపాలెం, మేజర్‌న్యూస్: ఎలక్షన్ విధులలో భాగంగా మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద జయరాజ్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ ఎస్ఎస్‌టి టీం షిఫ్ట్ వన్ డ్యూటీ మేరకు వేటపాలెం మండల కార్యాలయం వద్ద చెక్ పోస్ట్ ఏర్పరచి వాహనాలలో మద్యం డబ్బు అక్రమ రవాణా జరగకుండా తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వేటపాలెం పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ రాజా శివకుమార్, సిహెచ్ యెహెజ్కేలు పాల్గొన్నారు.

# వైసీపీ సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి: కదిరి బాబురావు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాయకత్వంలోని వైసిపి సంక్షేమ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించి ఒంగోలు పార్లమెంట్ వైసిపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, కనిగిరి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్‌ను ఫ్యాను గుర్తుపై ఓటువేసి భారీమెజారిటీతో గెలిపించాలని కనిగిరి మాజీఎమ్మెల్యే కదిరి బాబురావు అన్నారు. శుక్రవారం రాత్రి మండలకేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలో వైసీపీ అభ్యర్థులు చెవిరెడ్డి,దద్దాలకు మద్దతుగా జరిగిన ఎన్నికల ప్రచారంలో కదిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీకార్యాలయం నుండి ప్రధాన రహదారిగుండా రోడ్డు షో నిర్వహించారు. అనంతరం స్థానిక బస్టాండు కూడలివద్ద జరిగిన సభలో కదిరి బాబురావు మాట్లాడుతూగతంలో శాసనసభ్యునిగా కనిగిరి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు అందులో భాగంగా కనిగిరి నియోజకవర్గంలో ట్రిపుల్ ఐటి మంజూరు, రైల్వే లైన్, ఇంటింటికి తాగునీటి పథకం, పామూరు సి.ఎస్.పురం కనిగిరి



రెండులైన్ల రహదారి, సిఎస్ పురం చెరువుకట్ట ఆధునీకరణ, డొక్కలవాగుపై వంతెన నిర్మాణం, కెజిబివిలో ఇంటర్మీడియట్, మైదుకూరు సింగరాయకొండ జాతీయ రహదారి, నిమ్జ్, తదితర అభివృద్ధి పనులను మంజూరు చేయించినట్లు తనకు టిడిపిలో తగిన గుర్తింపు లేకుండా నమ్మకద్రోహం చేసినందుకు జగన్మోహనరెడ్డి నాయకత్వంపై నమ్మకంతో వైసిపిలో చేరానని వైసిపిలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు వైసీపీ ప్రభుత్వంతోనే అభివృద్ధి సంక్షేమం అని వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని నియోజకవర్గ అభివృద్ధి ప్రజాసమస్యల పరిష్కారం భాధ్యతనాది అని ప్రతిఒక్కరు వైసీపీని ఆదరించి అండగా నిలబడి పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్‌లను గెలిపిం చాలని ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి మరలా ముఖ్య మంత్రిగా జగనన్న సంక్షేమపాలనను కొనసాగిం చడాని కి ప్రజలు ఆశీర్వదించాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో కదిరిబాబురావు, వైసిపి అభ్యర్థి దద్దాల నారా యణ యాదవ్, జడ్పిటిసి మేకల శ్రీనివాసులు యాదవ్, వైస్ ఎంపిపి దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, భైరవకోన చైర్మన్ సిద్ధు రమణారెడ్డి, మండల వైసీపీ అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, జెసియస్ కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, వైసీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ బుజ్జి, జిల్లా వైయస్ఆర్‌టియుసి అధ్యక్షుడు మేకల బాలు, ఎంపిటిసి మన్నేపల్లి వి.పెద్దన్న, పలువు రు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలకు జగన్ తూట్లు

## - దర్శిని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాం - ఎన్నికల ప్రచారంలో అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి





దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రం జగన్ రివర్స్ పాలన నడుస్తుందని, ఒక్క హామీ అమలు చేయకుండా 95 శాతం హామీలను అమలు చేశానని అబద్ధాలు చెబుతున్నాడని అయన మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా దర్శి మండలం, బండి వెలిగండ్ల పంచాయతీ పరిధిలోని గంగపాలెం, కట్టసింగనపాలెం గ్రామాలలో గొట్టిపాటి లక్ష్మి ఎన్నికల ప్రచారం ప్రచారంను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ వారం రోజులలో రద్దు చేస్తామన్నా సి.పి.ఎస్ రద్దు ఏమైనది అని ప్రశ్నించారు. సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు జాబ్ క్యాలెండరు ఇస్తానని అధికారం చేపట్టక కనీసం ఒక్క డి.ఎస్.సి కూడా వేయకుండా యువతని మోసం చేశారన్నారు. మధ్య పానం నిషేధం తరవాతే ఓటుకు వస్తానన్న జగన్, లిక్కర్ బాండ్స్‌ను తాకట్టు పెట్టి రాబోయే 30 సంవత్సరాల వరకు మధ్య నిషేధం వీలు కాకుండా చేశారని గొట్టిపాటి ఆగ్రహం వ్యక్తం చేసింది. కల్తీ మధ్యం తాగి వందలాది మంది ప్రాణాలు కోల్పోయారని మరి కొందరు ఆసుపత్రి పాలయ్యారని అన్నారు. మహిళలకు న్యాయం చేయకపోగా వారి తాళి బొట్లుతో చెలగాటం ఆడుకుంటున్నాడని గొట్టిపాటి లక్ష్మి మండిపడ్డారు. మీ గొట్టిపాటి వారసురాలు మీ ఇంటికి వచ్చింది ఆడబిడ్డగా ఆశీర్వదించండి. ఒక కూతురుగా నన్ను ఆదరించండీ. మీ సమస్యలకు నేను భరోసానిస్తాను. బండివెలిగండ్ల పంచాయతీలోని గంగపాలెం, కట్టసింగన్నపాలెం గ్రామాల సమస్య నేను తెలుసుకున్నాను. మీకు ముఖ్యంగా సాగునీరు లేక వ్యవసాయ కూలీలు, వ్యవసాయ రైతులు జీవనోపాధి లేక అల్లాడిపోతున్నారు. సాగునీటి కోసం ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది పెద్దల అనుభవాలను నేను తీసుకుంటాను అదేవిధంగా తాగునీటి సమస్య కూడా ఈ గ్రామాలలో జటిలంగా కనిపిస్తుంది అంతర్గత డ్రైనేజీ లేక మురికి నీరు రోడ్లపై పారడం వల్ల ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారు. డెంగ్యూ జ్వరాలతో ఇబ్బంది పడుతున్నారు ఒక డాక్టర్‌గా తల్లి వేదన తెలుసు, రోగుల కష్టాలు తెలుసు, ప్రజల బాధలు తెలుసు ఒక్కసారి ఒక మహిళగా మీ ఇంటి ఆడబిడ్డగా వచ్చాను ఆదరించండి అభిమానించండి గెలిపించండి వచ్చే చంద్రబాబు పవన్ కళ్యాణ్ మోడీ నాయకత్వంలో ఏర్పడే ప్రభుత్వంలో మన కష్టాలు తీర్చుకుందాం మౌలిక సదుపాయాల కల్పనకు చేస్తానని గొట్టిపాటి బిడ్డనైనా మీ ఆడబిడ్డను హామీ ఇస్తున్నాను నన్ను నమ్మండి ఆశీర్వదించండి అని గొట్టిపాటి లక్ష్మి ప్రజలను కోరారు. గొట్టిపాటికి జన నీరాజనాల ఆయా గ్రామాల ప్రజలు పలికారు. మహిళలు, యువకులు ఉత్సాహంగా ఆమెకు ఎదురేగి ఘన స్వాగతం పలికారు.

## కుందూరు నాగార్జున రెడ్డి నామినేషన్ దాఖలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో నేడు గిద్దలూరు నియోజకవర్గ వైఎస్‌ఆర్‌సీపీ అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి వారి సతీమణి, పార్లమెంటు అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డితో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా సుమారు 10వేల మందితో భారీ ర్యాలీగా రాచర్ల రోడ్డు లోని శ్రీవెంకటేశ్వర స్వామి దేవస్థానం నుండి బయలుదేరి గిద్దలూరు తహసీల్దార్ వారి కార్యాలయంలో ఎన్నికల అధికారి నాగజ్యోతికి నామినేషన్ పత్రాలు అందచేశారు. 112 - గిద్దలూరు అసెంబ్లీ నియోజక వర్గం, గిద్దలూరు ఆర్ఓ ఆఫీస్ నందు శుక్రవారం వైఎస్ఆర్సీపీ అభ్యర్థిగా కుందూరు నాగార్జున రెడ్డి ఒక సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. మీడియాతో మాట్లాడిన నాగార్జున రెడ్డి గిద్దలూరు వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కుందూరు నాగార్జున రెడ్డి నామినేషన్ దాఖలు అనంతరం మీడియాతో మాట్లాడిన నాగార్జున రెడ్డి ఈయన వెంట ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, గిద్దలూరు వైఎస్ఆర్ సిపి నాయకులు గిద్దలూరు నియోజకవర్గ ఆరు మండలాల వైసిపి ముఖ్య నాయకులు మాజీ సర్పంచ్ శివపురం సురేంద్ర కుమార్, వైస్ చైర్మన్ ఆర్‌డి రామకృష్ణ, గిద్దలూరు మాజీ ఎంపీపీ కడప వంశధార్ రెడ్డి పెండ్యాల కిరణ్, కటారు రాజా అరుణ్ కుమార్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## భారీగా టిడిపి నుంచి వైసీపీలోకి చేరికలు

చీరాల రూరల్, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబు పట్ల ఉన్న ఆధరాభిమానులతో పలువురు టిడిపి నాయకులు వైసీపీలోకి చేరారు. స్దానిక ఐక్యనగర్ గ్రామ వాసులు శుక్రవారం



ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిధిగా కరణం వెంకటేష్‌బాబు హాజరయ్యారు. ఈ సందర్బం గా వైసీపీలోకి చేరిన టిడిపి నాయకులు మాట్లాడుతూ సుమారు 50 కుటుంబాల సభ్యులం వైసీపీలోకి చేరి, కరణం వెంకటేష్‌బాబు చేతుల మీదుగా పార్టీ కండువాను కప్పుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తేళ్ళ ప్రశాంత్‌రాజ్, మాచర్ల సైమన్, తేళ్ళ కోటేశ్వరరావు, దుడ్డు నాగేంద్రబాబు, దుడ్డు యేసోబు, దుడ్డు దావీదు, తేళ్ల సాల్మన్, దుడ్డు సురేష్, తేళ్ళ చరణ్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గిద్దలూరు అసెంబ్లీకి 5 నామినేషన్లు దాఖలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: 112 అసెంబ్లీ నియోజకవర్గంలో ఐదు మంది ఎమ్మెల్యే అభ్యర్థులుగా శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ముత్తుముల అశోక్ రెడ్డి ఒక సెట్ నామినేషన్ ఎన్నికల అధికారి నాగజ్యోతికి అందజేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కుందూరు నాగార్జున రెడ్డి ఒక సెట్ నామినేషన్ పత్రాన్ని ఎన్నికల అధికారి నాగజ్యోతికి అందజేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కుందూరు కల్పన ఒక సెట్ నామినేషన్ పత్రాలను (ఆర్ఓ) ఎన్నికల అధికారి నాగజ్యోతికి అందజేశారు. పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా జువాజీ పవన్ కుమార్ ఒకసారి నామినేషన్ పత్రాలు ఎన్నికల అధికారి నాగజ్యోతికి అందజేశారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా మూడవత్ లక్ష్మీ రామా నాయక్ ఒక సెట్ నామినేషన్ పత్రాలు ఎన్నికల అధికారికి అందజేశారు. గిద్దలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో గురువారం మొత్తం ఐదు మంది ఎమ్మెల్యే అభ్యర్థులుగా నామినేషన్ పత్రాలు ఆర్ఓ ఆఫీసు నందు అందజేసినట్లు తెలియజేశారు.

## అగ్నిని నిరోధిస్తే పెను ప్రమాదాలు తప్పుతాయి

చీరాల, మేజర్ న్యూస్: అగ్ని ప్రమాధం జరిగే మొదటి రెండు నిమిషాల సమయంలో అగ్నిని నిరోధిస్తే పెను ప్రమాధాలు తప్పుతాయని అగ్నిమాపక సహాయక జిల్లా అధికారి వివి రామకృష్ణ సూచించారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా శుక్రవారం స్ధానిక శ్రీకామాక్షి కేర్, ఐకాన్ హాస్పటల్‌లో



వైద్య సిబ్బందికి అగ్నిప్రమాధాల నివారణపై అవగాహాన కల్పించారు. ఈ సందర్భంగా వివి రామకృష్ణ మాట్లాడుతూ ఒక ఎలక్ట్రికల్ పాయింట్‌లో ఎక్కువ ప్లెగ్గులు పెట్టవద్దని, ఎలక్ట్రికల్ హోల్డర్స్ పట్ల తగిన జాగ్రత్తలు పాటించాలని, అవి వాడినంత సేపు దగ్గరుండాలని, విద్యుత్ పరికరాలకు నిప్పు అంటు కుంటే మెయిన్ ఆపేసి, పొడి ఇసుకను గానీ డ్రై కెమికల్ పౌడర్‌ను కాని చల్లాలన్నారు. అదే విధంగా ప్రతి గదికి ప్రత్యేంగా ఏసీబీలు అమర్చుకోవాలని, ఎలక్ట్రికల్ పాయింటస్ ఓవర్ లోడ్ వేయరాదని, ఇంటి నుంచి ఎక్కువ రోజులు బయటకు వెళ్లినప్పుడు ఎలక్ట్రికల్ మెయిన్ ఆపేయాలని, మీదుస్తులకు నిప్పు అంటుకుంటే పరిగెత్తకుండా నేలపై దొర్లాలని, కాలిన శరీర భాగం మీద చల్లని నీరు పోయవద్దని, పొగతో నిండిన గదులలో మోచేతులు, మోకాళ్ళుపై ప్రాకాలని, ముక్కుకు నోటికి అడ్డంగా తడిగుడ్డ కట్టుకుని గాలి పీల్చడం వలన పొగ/కార్బన్‌డైయాక్సడ్‌ని పీల్చకుండా ఆపవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో తాడివలస దేవరాజు, తాడివలస సురేష్, డాక్టర్ నవీన్, డాక్టర్ నరేష్ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## క్విస్‌లో మైక్రో కంట్రోల్, రియల్ టైమ్ పరిశ్రమలో దాని అప్లికేషన్లపై శిక్షణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక వెంగముక్కపాలెం క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ విభాగంలో శుక్రవారం 'మైక్రో కంట్రోల్, రియల్ టైమ్ పరిశ్రమలో దాని అప్లికేషన్లు' అనే అంశం మీద ఒక రోజు గెస్ట్ లెక్చర్ కార్యక్రమాన్ని ఐటి, ఐటి ఎలైడ్ బ్రాంచి విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఒక రోజు పాటు జరిగిన ఈ కార్యక్రమంలో రెండవ సంవత్సరం విద్యార్థులకు శిక్షణ కల్పించారు. ఈ కార్ర్యమానికి ఉపన్యాసకుడుగా అమృతా విశ్వ విద్యా పీఠం, అమరావతి ఇ.ఎస్.సి డిపార్ట్మెంట్ చెందిన ప్రొఫెసర్ షేక్ రాజాక్ వ్యవహరించడం జరిగింది. ప్రస్తుత వైజ్ఞానిక ప్రపంచం మైక్రో ప్రాసెస్, మైక్రో కంట్రోలర్స్ ద్వారా అనుసంధానించబడి ఆటోమేషన్ ఇండస్ట్రీస్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఆధారితమైన ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌ని అభివృద్ధి పరుచుటకు ఎంతగానో దోహద పడుతుందని, అటువంటి టెక్నాలజీలను ఇటువంటి కార్యక్రమాల ద్వారా డిజైనింగ్, మాన్యుఫాక్చరింగ్ రంగాలలో రాణించుటకు, ఉద్యోగకల్పనకు విద్యార్ధులకు ఎంతగానో ఉపయోగపడుతుందని కళాశాల యాజాన్యం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డా.నిడమానూరు సూర్య కళ్యాణ చక్రవర్తి, వైస్ చైర్మన్ నిడమానూరు గాయత్రీ, ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు పాల్గొనగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఏలైడ్ విభాగాధిపతులు సమన్వయకర్తగా వ్యవహరించారు.



## కుందూరు కల్పన నామినేషన్ దాఖలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు అసెంబ్లీ నియోజక వర్గం, గిద్దలూరు ఎన్నికల అధికారి ఆఫీస్ నందు శుక్రవారం వైఎస్ ఆర్సీపీ అభ్యర్థిగా కుందూరు కల్పన ఒక సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. కుందూరి కల్పనా రెడ్డి వెంట గిద్దలూరు నగర పంచాయతీ వైస్ చైర్మన్ ఆర్‌డి రామకృష్ణ రావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## ముత్తుముల అశోక్ రెడ్డి నామినేషన్ దాఖలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు నియోజకవర్గ 112 గిద్దలూరు అసెంబ్లీ నియోజక వర్గం, గిద్దలూరు ఎన్నికల అధికారి ఆఫీస్ నందు శుక్రవారం టీడీపీ అభ్యర్థిగా ముత్తుముల అశోక్ రెడ్డి ఒక సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ముత్తుముల అశోక్ రెడ్డి వెంట టిడిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## జగన్‌ను నమ్మే స్థితిలో ప్రజలు లేరు

### - టిడిపిలో చేరికలు

దర్శి, మేజర్‌న్యూస్: జగన్‌ను రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, తోబుట్టువులకు న్యాయం చేయని జగన్ రాష్ట్ర ప్రజలకు ఏమి న్యాయం చేస్తారని దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శి మండలంలోని బండి వెలిగండ్ల పంచాయతీ సర్పంచ్ వర్నె రవణమ్మ ఆమె కుమారుడు కాశి శుక్రవారం వైసీపీని వీడి గొట్టిపాటి



సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ జగన్ అండ్ కో అబ్దాలు చెప్పి ప్రజలను మరో మారు మోసం చేయటానికి ప్రయత్నం చేస్తున్నారు అని ఆమె అన్నారు. అసత్య ప్రచారాలు తప్ప అభివృద్ధి జాడే లేదని అన్నారు. జగన్ మీద వై.సి.పి నాయకులు మీద నమ్మకం లేకనే భారీగా టిడిపిలో చేరుతున్నారని గొట్టిపాటి అన్నారు. కట్టసింగన పాలెంలో దర్శి నియోజకవర్గ తెలుగుదేశం - జనసేన - బిజెపి ఉమ్మడి కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సమక్షంలో గుమ్మల్ల రోశయ్య, తోట కోటేశ్వరరావు ఆధ్వర్యంలో వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి కండువాలు వేసి టిడిపిలోకి గొట్టిపాటి లక్ష్మి సాదరంగా ఆహ్వానించారు.

## కొండేపి టిడిపి అభ్యర్థి డాక్టర్ బాల వీరాంజనేయ స్వామి నామినేషన్ దాఖలు

జరుగుమల్లి, మేజర్ న్యూస్: అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా శుక్రవారం కొండేపి నియోజకవర్గం కొండేపి టిడిపి అభ్యర్థి డాక్టర్ డోలసీ బాల వీరాంజనేయ స్వామి శుక్రవారం నామినేషన్ దాఖరాలకు జరుగుమల్లి మండలం నుంచి భారీ సంఖ్యలో ప్రజలు కార్యకర్తలు నాయకులు తలలి వెళ్లినట్టు మండల తెలుగు దేశం పార్టీ కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు తెలిపారు నామినేషన్ దాఖనాలకు కొండేపి నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ తో పాటు బిజెపి జనసేన పార్టీ మద్దతు భారీ సంఖ్యలో నామినేషన్ కు వచ్చినట్టు ఆయన సందర్భంగా తెలిపారు సైకో ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు 2014 టిడిపి అధికారంలో చేపట్టిన సంక్షేమ పథకాలే అభివృద్ధి జరిగింది తప్ప 2019లో వచ్చిన సైక ప్రభుత్వం అభివృద్ధి శూన్యమని ఈ సందర్భంగా ఆయన తెలిపారు అయితే ఇప్పటికే సైకో ప్రభుత్వానికి ప్రజలు విసిగి చెందిన ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తున్నాయి ఎప్పుడు చంద్రన్న ముఖ్యమంత్రిగా చూడాలని ఆశగా ఎదురు చూస్తున్నారని ఈ సందర్భంగా మండల పార్టీ కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు ఈ సందర్భంగా తెలిపారు అయితే ఈసారి బిజెపి జనసేన మద్దతు టిడిపికి ఉండటంతో 125 స్థానాలు టిడిపి గెలుచుకునే అవకాశాలు ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు టిడిపి అధికారం రాగానే ఆగిపోయిన అన్న క్యాంటీన్ ప్రారంభిస్తారని ఈ సందర్భంగా మండల పార్టీ కన్వీనర్ తెలిపారు



### మాజీఎమ్మెల్యే 'కదిరి'ని కలిసిన మండలనాయకులు

సిఎస్ పురం, మేజర్‌న్యూస్: కనిగిరి మాజీశాసనసభ్యులు,వైసిపి నాయకులు కదిరిబాబురావును శుక్రవారం మండల కేంద్రమైన సిఎస్ పురం పట్టణానికి చెందిన పలువురు నాయకులు వైసిపి మైనార్టీసెల్ రాష్ట్రకార్యదర్శి షేక్ బుజ్జి,ఇర్లవీరాంజనేయులు ఆధ్వర్యంలో కలిశారు. ఈసందర్భంగా మండలంలో వైసీపీ అభ్యర్థులు చెవిరెడ్డి భాస్కరరెడ్డి, దద్దాలనారాయణ యాదవ్ గెలుపుకు విస్తృత ప్రచారం చేపడుతున్నట్లు అదే విధంగా మండలంలోని పలు గ్రామాలలో పార్టీపరిస్థితి మెజార్టీ కోసం చేపట్టవలసిన చర్యలు గురించి వివరించారు. ఈసందర్భంగా కదిరిబాబురావు మాట్లాడుతూ వైసీపీ అభ్యర్థుల గెలుపు లక్ష్యంగా ముఖ్యమంత్రిగా జగన్మోహనరెడ్డి నాయకత్వంలో వైసీపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమపథకాలు ప్రజలకు వివరించాలని సూచించారు. ఈసందర్భంగా కదిరిని కలిసినవారిలో పలువురు నాయకులు ఉన్నారు.



### సంక్షేమ పాలనకు ఉమ్మడి కూటమి రావాలి

చీరాల, మేజర్ న్యూస్: ప్రజలకు సంక్షేమ పాలన అందించేందుకు మరియు అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని నడిపించేందుకు ఉమ్మడి కూటమి అధికారంలోకి రావాలని ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య అన్నారు. స్థానిక రామకృష్ణాపురంలో ఏబీసీ ఫ్యాషన్స్ సంస్థ కార్మికులు శుక్రవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఎంఎం కొండయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎం కొండయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యేగా నన్ను, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణప్రసాద్‌ను, సీఎంగా నారా చంద్రబాబు నాయుడును అఖండి మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎంఆర్‌ఎఫ్ రమేష్, నరాల తిరుపతిరాయుడు, సాయితేజ తదితర టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



### ఎంఎం కొండయ్యను కల్సిన నూతన ఓటర్లు

చీరాల, మేజర్ న్యూస్: నూతనంగా ఓటు హక్కు పొందిన యువకులు ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్యను కలుసుకున్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం మండలంలోని వాడరేవు గ్రామానికి చెందిన మొదటి సారిగా ఓటు హక్కు పొందిన యువకులు ఎంఎం కొండయ్యను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంఎం కొండయ్య మొదటి సారిగా ఓటు హక్కు పొందిన యువకులకు టిడిపి కండువా కప్పి పార్టీ విజయంలో మీవంతు సహాయ, సహకారాలు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోశాల శ్రీను, విన్నకోట జగదీష్, పృధ్వీ రామారావు, భువనగిరి గురు నారాయణ, హరిబాబు తదితర టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### టిడిపి ఉమ్మడి ప్రభుత్వంతో అభివృద్ధి సంక్షేమం

సిఎస్ పురం, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు నాయకత్వంలో టీడీపీ ఉమ్మడి ప్రభుత్వంతో రాష్ట్రాభివృద్ధి అన్నివర్గాల ప్రజలకు ఆర్థికసంక్షేమం అని టిడిపి ఉమ్మడి అభ్యర్థులను భారీమెజారిటీతో గెలిపించాలని మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మన బోయిన వెంగయ్య, పలువురు నాయ కులు అన్నారు.టీడీపీ అధిష్ఠానం పిలువుమేరకు ప్రజాసంక్షేమ ఆర్థికాభివృద్ధికి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలపై మండల టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి నాయకులు శుక్రవారం మండలంలోని అంబవరం,ఏ.కొత్తపల్లి గ్రామాల్లో విస్తృతప్రచారం చేపట్టారు.ఈసందర్భంగా టిడిపి జనసేన బిజెపి నాయకులు ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాలైన తల్లికివందనం ,సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, రైతులకు ఆర్థికసాయం,ప్రతిమహిళకు నెలకు 15వందలు,మహిళలకు ఉచితబస్సుప్రయాణం,నిరుద్యోగ యువతకు నెలకు 3వేలు నిరుద్యోగభృతి ఉద్యోగవకాశాలు ఇవ్వనున్నట్లు తెలుపుతూ సూపర్ సిక్స్ కరపత్రాలు అందజేశారు.అదేవిధంగా వివిధ వర్గాల ప్రజల ఆర్థిక సంక్షేమాభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరుచేసి ఆర్థికంగా అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్రంలో రామరాజ్యం స్థాపనకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడటానికి టీడీపీ యంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డిని ఆశీర్వదించి భారీమెజారిటీతో గెలిపించాలని రాష్ట్రంలో అవినీతి దోపిడీ అరాచక మాఫియాల వైసీపీ ప్రభుత్వానికీ చరమగీతం పాడాలని ప్రజాసంక్షేమం రాష్ట్రాభివృద్ధి టీడీపీ జనసేన బిజెపి ఉమ్మడి ప్రభుత్వంతో సాధ్యమని తెలుపుతూ ప్రజలకు వివరించారు.ఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, మండల తెలుగుయువత అధ్యక్షుడు బత్తులరమణయ్య(వెంకీ),క్లస్టర్ ఇంచార్జి యన్.సి.మాలకొండయ్య,మాజీ ఎంపిపి టి.పి.అల్లూరయ్య,సర్పంచులు ముప్పాళ్ల శ్యామల,కామనబోయిన వెంకటస్వామి, కోడూరు కొండయ్య, నాయకులు గుంటిమడుగు వెంకటరామరాజు,కుక్కా తిరపతయ్య, యడవల్లి నారాయణరెడ్డి,పలువురు మండల టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



### స్వామి నామినేషన్‌కు భారీగా తరలి వెళ్లిన కార్యకర్తలు

సింగరాయకొండ, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ కొండేపి నియోజకవర్గ అభ్యర్థిగా డోలా బాల వీరాంజనేయ స్వామి శుక్రవారం నామినేషన్ వేయుచున్న సందర్భంగా మండలంలో పండుగ వాతావరణం నెలకొంది. మండల పరిధిలోని పాకల ఊళ్ళపాలెం, బింగినపల్లి, కలికివాయి, కనమళ్ళ, సోమరాజు పల్లి, సింగరాయకొండ, గ్రామాల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలువేలాది సంఖ్యలో బయలుదేరారు.స్వామి నామినేషన్ ప్రతి కార్యకర్తకు నూతన ఉత్సాహం నెలకొంది. డప్పులు మేళతాళాలతో తెలుగుదేశం జెండాలతో ప్రతి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వేల్పుల సింగయ్య ఆధ్వర్యంలో పాత సింగరాయకొండ వరాహ నరసింహస్వామి ఆర్చి వద్ద కొబ్బరికాయలు కొట్టి డోలా బాల వీరాంజనేయ స్వామి శాసనసభ్యునిగా అత్యధిక మెజారిటీతో గెలుపొందాలని మొక్కుకున్నారు. అనంతరం మేళ తాళాలు డప్పు లతో భారీ బాణాసంచా కాలుస్తూ స్థానిక పార్టీ కార్యాలయం వద్ద నుండి జాతీయ రహదారి వరకు వేలాది మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో ర్యాలీగా నామినేషన్ కు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గాలి హరిబాబు, మించల బ్రహ్మయ్య, సన్నె బోయిన మాలకొండయ్య, మండల పరిధిలోని అన్ని గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



### 24న 'ఉగ్ర ' నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి - టిడిపి నేతలకు పువ్వాడి పిలుపు

పామూరు, మేజర్ న్యూస్ : టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి కనిగిరి లోని నామినేషన్ వేయు సందర్భంగా జరిగే నామినేషన్ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా భారీగా తరలిరావాలని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం టిడిపి కార్యాలయంలో టిడిపి నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 24న కనిగిరిలోని అమరావతి గ్రౌండ్ టిడిపి కార్యా లయం నుంచి నామినేషన్ వేసేందుకు ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగళూరు), పువ్వాడి రామారావు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, షేక్. గౌస్ బాషా, బైరెడ్డి జయరామిరెడ్డి, బొల్లా నరసింహారావు, సయ్యద్ అమీర్ బాబు, యిర్రి కోటిరెడ్డి,దారపనేని కొండబాబు,గోళ్ళ వెంకటేశ్వర్లు, తిరివీధి చంద్రశేఖర్,యారవ ప్రసాద్ రెడ్డి, మద్దిశెట్టి రమాదేవి, డివి. మనోహర్, ఉప్పలపాటి హరిబాబు, పాలపర్తి వెంకటేశ్వర్లు, దయండ శివశంకర్,చావా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



### కందుల నారాయణరెడ్డికి ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని కందుల నారాయణరెడ్డి నివాసంలో ఎమ్మార్పీఎస్ ప్రతినిధి బృందం ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కందుల నారాయణరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం నారాయణ రెడ్డిని ఎమ్మార్పీఎస్ ప్రతినిధి బృందం కలసి పూలదండ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ మాట్లాడుతూ కందుల నారాయణరెడ్డి గెలుపు కోసం మార్కాపురం నియోజకవర్గంలో గ్రామస్థాయి నుంచి ఇంటింటికి గెలుపు కోసం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహిస్తామన్నారు. షెడ్యూల్ కులాల వర్గీకరణ పరిష్కారం కావాలన్నా, మాదిగల జీవితాల్లో వెలుగులు నింపాలంటే చంద్రబాబునాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా రావాలన్నారు. చంద్రబాబు నాయుడు గెలుపు మాదిగల గెలుపుగా చూడాలని పేర్కొన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో వర్గీకరణ జరిగిన కాలంలో మాదిగ జాతికి 23 వేల ఉద్యోగులు రావడం జరిగిందన్నారు. అలాగే చదువుకుంటున్న విద్యార్థులకు ఉన్నత విద్య అవకాశాలు కూడా రావడం జరిగిందని అన్నారు. వర్గీకరణ ఉంటేనే మాదిగ జాతికి మేలు జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాదిగలకు తీవ్ర అన్యాయం చేశారని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి మాదిగలను నమ్మించి మోసం చేసిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోతాన్నారు. మాదిగ జాతిని మోసం చేసిన జగన్మోహన్ రెడ్డిని రానున్న ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మున్నంగి నాగరాజు మాదిగ, రాష్ట్ర నాయకులు పందీటి కాశీరావు మాదిగ, మార్కాపురం నియోజకవర్గం ఇన్చార్జి కిషోర్ కుమార్ మాదిగ పాల్గొన్నారు.



### కరణం వెంకటేష్‌ను గెలిపించుకుందాం

చీరాల రూరల్, మేజర్ న్యూస్: అభివృద్ధి సంక్షేమానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబును గెలిపించుకుందామని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలాని పిలుపునిచ్చాడు. స్థానిక జంజనం కాంప్లెక్సులో శుక్రవారం దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో షేక్ జిలాని విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా షేక్ జిలాని మాట్లాడుతూ శాసన సభ్యుడు కరణం బలరాం మరియు కరణం వెంకటేష్‌బాబులు నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ, ప్రధానంగా చిన్న పిల్లల మరియు వాకింగ్ పార్కులు ఏర్పాటు తదితర అనేక అభివృద్ధి కార్యక్రమాలు నియోజకవర్గంలో నిర్వహించారన్నారు.

# గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని దేశాయిపేట పంచాయతీ పరిధిలోని నీలకంఠపురం అనాధ వృద్ధ శరణాలయంలో ఆశ్రమ కన్వీనర్ సత్రం మల్లేశ్వర రావు ఆధ్వర్యంలో చీరాల హైమా హాస్పిటల్ అధినేత డాక్టర్



జి.సుబ్బారావు (ఎంబిబిఎస్, డిజీవో) ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. డాక్టర్ సుబ్బారావు చేతుల మీదుగా గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా సత్రం మల్లేశ్వర రావు మాట్లాడుతూ ప్రతి నెల మూడో శుక్రవారం గర్భిణీ స్త్రీలకు అందించే పౌష్టికాహారం పంపిణీ జరుగుతుండటం ఆనవాయితీగా వస్తుందని, ఈ నెల మూడో శుక్రవారం ఈరోజు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. డాక్టర్ హేమ సుబ్బారావు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు విద్యావంతులైనట్లయితే ప్రెగ్నెన్సీ సమయంలో మూఢనమ్మకాలు వదలి పరిస్థితుల కనుగుణంగా నడుచుకోగలరని, పౌష్టికాహారంపై దృష్టి, శరీరానికి తగు వ్యాయామం, మానసిక ప్రశాంతత ఉండేలా చూసుకోవాలని, అప్పుడే నార్మల్ డెలివరీ జరిగేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు నెలవారి మందులు ఉచితంగా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రతినెలా జరుగు ఈ కార్యక్రమంలో గర్భిణులకు అందేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేశాయి పేట నుండి సుమారు 25 మంది గర్భిణీ స్త్రీలు పౌష్టికాహార పంపిణీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ కన్వీనర్ మల్లేశ్వరరావుతో పాటు, ఆశ్రమ శాశ్వత అధ్యక్షులు గుత్తి విశ్వేశ్వరరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో బుర్రా లక్ష్మి, వెంకట సాయి

ఉలవపాడు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ సతీమణి బుర్రా లక్ష్మి, తనయుడు బుర్రా వెంకట సాయి మండలంలోని చాకిచర్ల గ్రామంలో శుక్రవారం సాయంత్రం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా కందుకూరు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్‌ను, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి



వి.విజయసాయిరెడ్డిని ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను వారు అభ్యర్థించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధిని గురించి ఓటర్లకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాయిల మస్తా నమ్మ, జడ్పిటిసి అరుణ, జె.సి.యస్ మండల కన్వీనర్ వెలిచెర్ల ధనకోటి, సచివాలయ కన్వీనర్లు గృహసారధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మా మామను నిండు మనస్సుతో ఆశీర్వదించండి

### – ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించిన అన్నా అనూష

పొదిలి,మేజర్‌న్యూస్: తమ మామ గిద్దలూరు ఎమ్మెల్యే,మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబును నిండు మనస్సుతో ఆశీర్వదించాలని అన్నా కృష్ణచైతన్య సతీమణి అన్నా అనుషా కోరారు.తమ మామ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు గెలుపును కాంక్షిస్తూ శుక్రవారం అన్నా అనూష పట్టణంలోని విరాట్‌నగర్,పిచ్చిరెడ్డి కాలనీలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.వైకాపా ఐదేళ్ళ పాలనలో అందించిన సంక్షేమ



పథకాలను ఆమె ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరించారు.ప్రజలకు సంక్షేమ పథకాలు ఎథావిదిగా కొనసాగాలంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరోమారు అధికారంలోకి రావాలన్నారు.తన మామ అన్నా రాంబాబును గెలిపించాలని అభ్యర్థించారు.అన్నా రాంబాబు గెలుపు మార్కాపురం నియోజకవర్గ అభివృద్ధికి మలుపని చెప్పారు.కార్యక్రమంలో మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు తాతా సత్యన్నారాయణ,శింగారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, నగర పంచాయతీ వైకాపా కన్వీనర్ షేక్ నూర్జహాన్‌బేగం,మహిళా నాయకులు దోర్నాల వరలక్ష్మమ్మ,వాకా రమాదేవి,మెట్టు రమణమ్మ,తాతా లక్ష్మి సింధూరి,గుంటూరి అనురాధ,కొత్తూరి ప్రసన్న,తాత సుభాషిణి,మాధవి,తాతా హరిత,కొండా రాధ,కొండా జ్యోతి,భూమా పద్మావతి,మాజీ ఎంపిటిసి షేక్ గౌసియాబేగం,వరికూటి శిరీష తదితరులు పాల్గొన్నారు.

# టిడిపితోనే రాష్ట్రం అభివృద్ధి : బిఎన్

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మద్దిపాడు గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ శాసనసభ అభ్యర్థి బిఎన్ విజయ్ కుమార్ హాజరయ్యారు. తెలుగుదేశం ధ్యేయం నిత్యావసరాల ధరల నియంత్రణ, విద్యుత్ ధరల సవరణ, అభివృద్ధి-సంక్షేమం రెండింటిని సమానంగా పరుగులెత్తిస్తామని విజయ్ కుమార్ తెలియజేశారు. పారిశ్రామిక అభివృద్ధి ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని తెలియజేశారు.చంద్రన్న బీమా రూ.10 లక్షలకి పెంచడం ద్వారా ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారు. ప్రతి ఇంటికి సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితం, తరువాత తక్కువ ధరకు సరఫరా, ప్రతి ఇంటికి సూపర్ సిక్స్ పథకాలు గురించి వివరణ, మళ్ళీ అందరం బాగుండాలి అంటే తెలుగుదేశం రావాలి, అభివృద్ధి కావాలి అంటే తెలుగుదేశం రావాలి అని ప్రజలకి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో





మండల పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు, ఆడక స్వాములు, మాజీ సర్పంచ్ ఉప్పగుండూరి నాగేశ్వరరావు, గ్రామపార్టీ అధ్యక్షులు కడియాల రఘు బాబు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు నున్న బాల సుబ్రహ్మణ్యం, నవులూరు శివకృష్ణ, పాటిబండ్ల చెంచయ్య, బీజేపీ రమణ, కాకుమాను కోటి, అడపాల వెంకటేశ్వరావు, మద్ద శివరామకృష్ణ, గంగిశెట్టి మాలకొండయ్య, దిబ్బి సుధాకర్ రావు, సుద్దపల్లి అనిల్, మద్దా సంజీవరావు, సుద్దపల్లి సుబ్బారావు, పురాలశెట్టి బ్రహ్మయ్య, సుద్దపల్లి కొండలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## టిడిపిలో చేరిన పెద్దపల్లెపాలెం వాసులు

ఉలవపాడు, మేజర్ న్యూస్ : ఉలవపాడు మండలం కరేడు పంచాయతీలోని పెద్దపల్లెపాలెం గ్రామానికి చెందిన పలువురు వైసీపీని వీడి



కందుకూరు నియోజక వర్గ టిడిపి, జనసేన,బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వర రావు సమక్షంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీలో చేరారు.పల్లె పాటి సుబ్రహ్మణ్యం,గొల్లపోతు గోపి,శ్రీను,వెంకట కృష్ణారావు,అశోక్,ఈశ్వర్,కొప్పాడి నాగేశ్వరరావు,ఏడు కొండలు,వెంకట కృష్ణారావు,పీత ఏడుకొండలు,నాయుడు రాఘవులు తదితరులు గ్రామ నాయకుడు గొల్లపోతు యానాది ఆధ్వర్యంలో పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కొప్పాడి స్వాములు,నాయుడు రాజు,కొక్కిలిగడ్డ నాంచార్లు పాల్గొన్నారు.

## డ్రైనేజీ ఆక్రమణలపై కదలిన సచివాలయ సిబ్బంది

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని కొంతమంది వ్యాపారస్తులు ఇష్టారాజ్యంగా డ్రైనేజీ కాలువలను ఆక్రమించుకొని వాటిపై వ్యాపారాలు చేయడం వలన ట్రాఫిక్ సమస్య విపరీతంగా పెరిగిపోతుందని దీనిని దృష్టిలో పెట్టుకొని రోడ్లకు ఇరువైపులా మార్జిన్ ఏర్పాటు చేసి ప్రజలకు ట్రాఫిక్ వలన ఇబ్బందులకు గురికాకుండా గిద్దలూరు పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు ముందుకు కదిలారు. ఈ సందర్భంగా గిద్దలూరు



నగర పంచాయతీ టీ.పి.బి.ఓ రాజా రెడ్డి మాట్లాడుతూ ఇష్టారాజ్యంగా రోడ్లపై వ్యాపారాలు చేయడం వల్ల ట్రాఫిక్ సమస్యకు తీవ్రమైన ఇబ్బందులు గురవుతున్నారని దీని గురించి అనేక ఫిర్యాదులు వచ్చాయని వీటిపై స్పందించి తగు చర్యలు తీసుకుంటున్నామని గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్, ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గిద్దలూరులో వ్యాపారస్తులకు రోడ్లకు ఇరు వైపులా మార్జిన్ ఏర్పాటు చేస్తున్నామని మార్జిన్ దాటి ముందుకు వచ్చి వ్యాపారాలు చేసుకోరాదని దీనివలన ప్రజలకు తీవ్రమైన ఇబ్బందులు గురవుతున్నారని ప్రజా శ్రేయస్సు దృష్టిలో ఉంచుకొని ఇటువంటి చర్యలు తీసుకుంటున్నామని ఎవరైనా ఇష్టారాజ్యంగా రోడ్లపై వ్యాపారాలు చేసిన అతిక్రమించడం ఎలా మొదటిసారిగా వారికి జరిమానా విధించబడనని రెండవసారి కఠినంగా చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ప్రణాళిక విభాగం అధికారులు, వార్డ్ సచివాలయ మహిళ సంరక్షణ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## బిఎన్ సమక్షంలో భారీ చేరిక



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలో వైసీపీ నుండి భారీ చేరికలు మండల పార్టీ కార్యాలయంలో జరిగింది. సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ కూటమి బల పరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బిఎన్ విజయ కుమార్ సమక్షంలో తెలు గుదేశం పార్టీలో చేరారు. వెల్లంపల్లి గ్రామ సర్పంచ్ చిట్టిబోయిన అనిల్, అన్నంగి గ్రామ సీనియర్ వైసీపీ నాయకులు బోడ పాటి కోటేశ్వరరావు, అన్నాబత్తిన వెంకటేశ్వర్లు, నలమోతు ఆంజనేయులు, కోలా జీవరత్నం, తుపాకుల వెంకటరావు, కొలచనకోట గ్రామం నుండి చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు, వెల్లంపల్లి ఎంపీటీసీ అద్దేపల్లి దుర్గా భవాని, మాజీ సర్పంచ్ దాట్ల వేణు రాజు, ఆడక స్వాములు, జనసేన పార్టీ అధ్యక్షులు నున్న బాలసుబ్రమణ్యం, అన్నంగి గ్రామపార్ట్ అధ్యక్షులు నారిపెద్ది అనిల్, అన్నాబత్తిన శ్రీను, రాయపాటి రమేష్, రాయపాటి వెంకటస్వామి, చెవుటూరి శ్రీను, బోడపాటి వీరాంజనేయులు, క్లస్టర్ ఇంచార్జి దేవబత్తిన ప్రసాదరావు, బీజేపీ రమణ తదితరులు పాల్గొన్నారు.

## 15 కుటుంబాలు టీడీపీలో చేరిక

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని దారంవారిపాలెంకు చెందిన 15 కుటుంబాల వారు డాక్టర్ లలిత్ సాగర్ సమక్షంలో దారం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నుండి తెలుగుదేశం పార్టీలో చేరటం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి, పార్లమెంట్ కార్యవర్గ సభ్యులు మానం రమేష్, శాగం కొండారెడ్డి, రాష్ట్ర మైనార్టీ నాయ కులు షేక్ బడే, నాగా ర్జున తదితరులు పాల్గొన్నారు. పార్టీలో మంచాల గిరి, మంచాల కృష్ణా రెడ్డి, సోము వెంకటేశ్వర రెడ్డి, యనం



చలపతి, దారం వెంకటేశ్వరరెడ్డి, దారం దశరథ రామి రెడ్డి, మారం అంజిరెడ్డి, మంచాల రమణా రెడ్డి, పాలెం వెంకటేశ్వర రెడ్డి, మంచాల మల్లిఖార్జున రెడ్డి, పేరం బలరామి రెడ్డి, పాలెం రత్నా రెడ్డి, పేరం అంజిరెడ్డి, రావులపల్లి రాజా, పాలెం రమణా రెడ్డి, పాలెం రామిరెడ్డి, సోము వెంకటేశ్వర రెడ్డి తది తరులు చేరారు.




# కసిగా పని చేయండి

**అత్యధిక మెజార్టీపై దృష్టి పెట్టండి**
**ఒంగోలులో టిడిపి జెండాను రెపరెపలాడించాలి**
**43వ డివిజన్ నేతల ఆత్మీయ సమావేశంలో దామచర్ల**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : అత్యధిక మెజార్టీపై దృష్టి పెట్టి ఒంగోలులో టిడిపి జెండాను రెపరెలాడించాలని ఎన్డీయే కూటమి అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ అన్నారు. నగరంలోని 43వ డివిజన్ పరిధిలోని శ్రీరాం కాలనీలో డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో దామచర్ల పాల్గొన్నారు. ఈసందర్భంగా డివిజన్ నేతలకు దిశా నిర్ధేశం చేశారు. వచ్చే రోజులు చాలా కీలకం అన్నారు. ప్రతీ ఒక్కరూ కష్టపడి పని చేసి ఒంగోలు గడ్డపై టిడిపి జెండాను రెపరెపలా డించా లని సూచించారు. సమన్వయంతో ప్రతీ ఒక్క ఓటర్‌ను కలవాలని, సైకిల్ గుర్తుకు ఓటేసి గెలిపిం చాలని విజ్ఞప్తి చేశాయని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు టీవీ శ్రీరామ్‌మూర్తి, కొఠారి నాగేశ్వ రావు, పెద్దిరెడ్డి సూర్యప్రకాష్‌రెడ్డి, పల్లపోతు వెంకటే శ్వర్లు, తోక వీరయ్య, ములగా రమేష్, కమ్మ వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## బిఎన్ సోదరుడు నామినేషన్ దాఖలు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఆర్వో ఆఫీస్‌లో సంతనూతలపాడు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి బి.ఎన్. విజయ్‌కుమార్ తరుపున వారి సోదరుడు బొమ్మాజీ అనిల్‌కుమార్ నామినేషన్ వేశారు. వారితో మాజీ ఎమ్మెల్యే చెంచు గరటయ్య, బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు మన్నం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# జోరుగా టిడిపిలోకి వలసలు




**ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార పార్టీకి క్యాడర్ దూరం**
**ఒంగోలులోని ప్రతీ డివిజన్‌లో వైసిపి శ్రేణులు వలసలబాట**
**దామచర్ల సమక్షంలో తెదేపా తీర్థం**

ఒంగోలు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీలోకి వలసల జోరు కొనసాగుతూనే ఉంది. ఎన్నికలు సమీ పిస్తున్న వేళ అధికార పార్టీకి క్యాడర్ దూరం అవుతోంది. ఒంగోలులోని ప్రతీ డివిజన్‌లో వైసిపికి నాయకులు, కార్యకర్తలు గుడ్ బై చెబుతున్నారు. ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ సమక్షంలో టిడిపిలోకి చేరుతున్నారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా స్వాగతం పలికారు.

**టిడిపిలోకి 150 కుటుంబాలు...**

ఒంగోలు నగరంలోని కాపు కల్యాణ మండపంలో వైసిపి నాయకులు కోల ప్రభాకర్ టిడిపిలోకి చేరారు. వారితో పాటు వారి అనుచరులు, బంధు మిత్రులు సుమారు 150 కుటుంబాలు వైసిపిని వీడాయి. కూటమి అభ్యర్థి దామచర్ల జనార్ధన్, మాగుంట రాఘవరెడ్డి సమక్షంలో పార్టీలోకి చేరారు. వారికి పార్టీ కండువా కప్పి సాదర స్వాగతం పలికారు.

**35వ డివిజన్‌లో...**

నగరంలోని 35వ డివిజన్ వైసిపి అధ్యక్షులు గంజం రంగనాథ్, జిల్లా బ్రాహ్మణ సేవా సమితి కార్యదర్శి ముక్తినూతలపాటి వాసులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. దామచర్ల నివాసంలో వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానం పలికారు. టిడిపి గెలుపుకు కష్టపడి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదరించండి...అభివృద్ధేంటో చూపిస్తా

**దర్శి ప్రాంతాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతా - రోడ్లను సుందరంగా చేస్తా, ప్రజా సమస్యలకు తొలి ప్రాధాన్యత ఇస్తా**

**వెంగయ్యపాలెం, పడమర వీరయపాలెం గ్రామాల్లో గొట్టిపాటి లక్ష్మీ ప్రచారం**




కురిచేడు,మేజర్‌న్యూస్: ఆదరించండి, అభివృద్ధేంటో చూపిస్తానని ఎన్డీయే కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మండల పరిది లోని వెంగయ్యపాలెం, పడమర వీరయపాలెం గ్రామాల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచార రథంపై నాదండ్లె బ్రహ్మం చౌదరి, మాజీ ఇన్‌చార్జ్ పమిడి రమేష్, మాజీ శాసన సభ్యులు నారపుశెట్టి పాపారావు, మండల అధ్యక్షులు నెమలయ్య, ముఖ్య నేతలతో కలిసి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ మీ ఆడబిడ్డగా మీ ఇంటికి వచ్చా, మీ ఊరు వచ్చాను ఆదరించండి. నేను మీ గొట్టిపాటి ఆడబిడ్డను మీ ఇంటి బిడ్డను మీ చెల్లిని మీ తోగుట్టువును మీ డాక్టర్ అమ్మను గొట్టిపాటి లక్ష్మి అను నేను మీ ఇంట్లో బిడ్డను కురిచేడు మండలంలో అన్ని సమస్యలను తెలుసుకున్నాను. ముఖ్యంగా మన వెంగయపాలెం, పడమర వీరాయపాలెంలో అన్ని గ్రామాలలో ఎలాగైతే తాగునీటి సమస్య ఉందో అదే పరిస్థితి ఇక్కడ ఉంది. అయితే అన్నింటి కన్నా ముఖ్యం ఒక కిలోమీటర్ దూరం తారు రోడ్డు వేస్తే మీ గ్రామానికి రవాణా వ్యవస్థ ఇబ్బంది లేకుండా ఉంటుంది. వచ్చేది మన ప్రభుత్వం మన అభివృద్ధి విధాత చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో అటు కేంద్రంలో మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో చంద్రన్న ప్రభుత్వం ఏర్ప డబోతుందన్నారు. గొట్టిపాటి అంటే నిబద్ధత విశ్వసనీయత మీ అందరికీ తెలుసు ఆ కుటుంబంలో బిడ్డను నేను చాలామంది పెద్దలు చెప్తున్నారు మీ తాతయ్య లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మిం చడం అమ్మ స్కూలు కట్టాడమ్మా నాకెంతో ఆనందంగా ఉంది నేను గొట్టిపాటి వారసురాలుగా ప్రజల కనీస మౌలికసదుపాయాలు కల్పించడమే నా ధ్యేయం విద్యా వైద్యం ఆరోగ్యం ఉపాధి అవకా శాలకు తొలి ప్రాధాన్యత నిచ్చి దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా మారుస్తాను, నన్ను నమ్మండి, నాకు ఓటు వేయండి గెలిపించండి అభివృద్ధి ఏమిటో చూపిస్తాను, అంతేకానీ గ్రూపులో రాజకీయాలు ఓట్ల కోసం మాటలు చెప్పే నాయకులను మీరు చూసుంటారు నేను అలా కాదు నేను ప్రజల కోసం పని చేస్తాను దర్శిలోనే ఉంటాను డాక్టర్గా ప్రజల నాడి తెలుసుకొని అన్ని రకాల వైద్యాలు చేసి అభివృద్ధి దర్శిని చూపిస్తాను. ఆదరించండి అభిమానిం చండి ఆశీర్వదించండి పెద్దలు అనుభవిజ్ఞులు మన టిడిపి జనసేన కూటమి ఉమ్మడి అభ్యర్థి మాగుంట శ్రీనివాస్ రెడ్డిని ఎంపీ అభ్యర్థిగా గెలిపించాలని కోరుచున్నాను మీ అందరి సమ స్యలు నా సమస్యలుగా తీసుకొని పరిష్కరిస్తానని హామీ ఇస్తున్నాను.

# దామచర్ల, మాగుంటను గెలిపించండి

**కరవది ఎన్నిక ప్రచారంలో దామచర్ల, మాగుంట కుటుంబ సభ్యులు**




ఒంగోలు, మేజర్‌న్యూస్ :ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్, ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి గెలుపే లక్ష్యంగా కుటుంబ సభ్యులు విస్తృత ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. శుక్రవారం మండల పరిధిలోని కరవది గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో ఎమ్మేల్యే అభ్యర్థి దామచర్ల జనార్ధన్‌కి, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తిచేశారు. ఈ ఎన్నికల ప్రచారంలో దామచర్ల సతీమణి నాగ సత్య లతమ్మ, కుమార్తె దామచర్లఅనీషాలక్ష్మి, మాగుంట శ్రీనివాసులురెడ్డి కోడలు మాగుంట చందన, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## దామచర్ల దంపతులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు

**- శాలువాతో సత్కరించిన షేక్ రియాజ్**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్డీయే కూటమి అసెంబ్లీ అభ్యర్థి దామ చర్ల జనార్ధన్ దంపతులకు ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్ పెళ్లి రోజు శుభాకాంక్షలను తెలియ జేశారు. ఒంగోలులోని వారి స్వగృహంలో శాలువాతో సత్కరిం చారు. ఇలాంటి పెళ్లి రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## నరేంద్ర వర్మ ధర్మపత్ని హరికుమారిచే నామినేషన్ దాఖలు

బాపట్ల టౌన్ మేజర్ న్యూస్ : బాపట్ల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుందని ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి నరేంద్ర వర్మ అన్నారు.ఆయన సతీమణితో కలిసి పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ క్షీర భావనారాయణ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపి అభ్యర్థి కృష్ణ ప్రసాద్ కూడా దేవలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాపట్ల ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నరేంద్ర వర్మ నామినేషన్ పత్రాలను ఆయన సతీమణి హరి కుమారి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఈ నియోజకవర్గంలో గెలుస్తుందని,నరేంద్ర వర్మ చరిత్ర సృష్టిస్తున్నట్లు చెప్పారు. ప్రజలందరూ తెలుగుదేశం పార్టీకి ఓటేసి గెలిపించాలని ఆమె కోరారు.



# వామ్మో.. ఇదేం పాలనా..ఈ సారి మా ఓట్లు మీకే

**- ఇంటూరి సౌజన్య ప్రచారానికి మద్దతు తెలుపుతున్న ప్రజలు**

**- ఇంటూరినాగేశ్వరరావు కష్టాన్ని చూస్తున్నాం..అయనే గెలుస్తారు**

**- సౌజన్యలో ప్రచారంలో తమ అభిమతాన్ని వ్యక్తంచేస్తున్న ప్రజలు**

(కందుకూరు, మేజర్‌న్యూస్)

వామ్మో ! ఇదేం పాలనమ్మా ! చంద్రబాబు కంటే గొప్పగా చేస్తాడని నమ్మి... ఒకసారి చూద్దాంలే అని పోయినసారి జగన్ కు ఓటు వేసాం. మా ఇంట్లో ఓట్లే కాకుండా తెలిసిన వాళ్ళ చేత కూడా చెప్పి వేయించాం.

కానీ ఇలా చేస్తాడనుకోలేదమ్మా ! కరెంట్ బిల్లు ఎక్కువ వచ్చిందని మా అత్త గారి పెన్షన్ తీసేసారు. మా అబ్బాయి డిగ్రీ చదివి ఉద్యోగం దొరక్క మూడేళ్ల నుంచి షాపులో గుమస్తాగా వెళుతున్నాడు. ఇక మున్సిపాలిటీలో పన్నులు గురించి, నిత్యవసర వస్తువుల ధరల బాదుడు భరించలేకపోతున్నాం. మొన్న మా పక్కింటోళ్లు కొత్తగా ఇల్లు కట్టుకుంటుంటే, ట్రాక్టర్ ఇసుక 5 వేలు పెడితే గాని దొరకలేదు. మరీ ఇంత దారుణమా ?

ఈసారి మా ఓట్లు ఎక్కడికీ పోవు. ఈసారి మేము, మా చుట్టుపక్కల వాళ్ళు



తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని అనుకున్నాం. ఇంటూరి నాగేశ్వరరావు కష్టం, సేవా కార్యక్రమాలను రెండేళ్ల నుంచి చూస్తూనే ఉన్నాం, ఆయన మంచితనం గురించి వింటూనే ఉన్నాం. ఏం ఇబ్బంది లేదు. కచ్చితంగా మీరే గెలుస్తారు అంటు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, టిడిపి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తరపున ప్రచారం చేస్తున్న



ఇంటూరిసౌజన్యకు ప్రజలు భరోసా ఇస్తున్నారు. పట్టణంలోని 18వ వార్డు శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహం ప్రాంతంలో,16 వార్డు సోమేశ్వరాలయం ఎదురు బజారు, వినాయక గుడి ప్రాంతంలో టిడిపి ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులను గెలపించాలని సౌజన్య ప్రచారం నిర్వహించారు. ఏ ఇంటికి వెళ్ళినా, వైసీపీ ప్రభుత్వంపై ఇదే స్థాయిలో అసంతృప్తి రగిలిపోతోందని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం ఖాయమని సౌజన్య పేర్కొన్నారు.

కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు వడ్లమూడి చెంచునారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీనివాసులు, పట్టణ కోశాధికారి కొత్తూరి సుధాకర్ రావు, ఆర్యవైశ్య నాయకులు కొత్త సుబ్బారావు, కోట కిషోర్, ముచ్చెల్లి ఉమామహేశ్వరరావు, వేమూరి సుధాకర్, పబ్బిశెట్టి వరదరాజా, కంకణాల వెంకటేశ్వర్లు, కోట నరసింహం, కొత్త వెంకటేశ్వర్లు, కనమర్లపూడి అవినాష్, మోదడుగు శ్రీను, కొత్త వెంకటేష్, మద్ది ప్రసాద్, దేసు రాజా, మద్ది మహేంద్ర, కొత్త శ్రీను, కొంజేటి రమణయ్య, పార్టీ నాయకులు షేక్ రఫీ, షేక్ నజీర్ బాష, షేక్ మున్నా, షేక్ ఫిరోజ్, షేక్ సలీమ్, షేక్ బాజీ, షేక్ జిలాని భాష, ముప్పవరపు వేణు, మచ్చా మనోహర్ మనోజ్, గుమ్మా శివ, షేక్ బాషావలి, సంగా పాండురంగారావు, పట్టణ మహిళా కమిటీ అధ్యక్షురాలు, ముచ్చు లక్ష్మీ రాజ్యం, పట్టణ కమిటీ మహిళలు పాల్గొన్నారు.

## మాగుంట, రాఘవ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసిన షబ్బీర్





పొదిలి మేజర్ న్యూస్: టిడిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి, ఆయన తనయుడు మాగుంట రాఘవరెడ్డి లను శుక్రవారం జిల్లా లీగల్ సెల్ అధికార ప్రతినిధి షేక్ షబ్బీర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాగుంట శ్రీనివాస రెడ్డి, మాగుంట రాఘవ రెడ్డిలు రానున్న ఎన్నికల్లో మాగుంట, కందుల నారాయణరెడ్డి ల విజయానికి కృషి చేయాలని వారు కోరారు.

## దివివారిపాలెం శ్రీసీతారాములకళ్యాణంలో పాల్గొన్న నాగేశ్వరరావు



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని దివివారిపాలెం గ్రామంలో గ్రామస్తుల ఆహ్వానం మేరకు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి కందుకూరు నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు హాజరైనారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం తానికొండ ఆంజనేయులు, దివి తిరుపతినాయుడు, పాతూరి శివప్రసాద్, నల్లూరి సుబ్బారావు, నల్లూరి రమేష్, దివి సాయి కృష్ణ స్థానికులు భారీగా పాల్గొన్నారు.

## శ్యామల పెద్ద వెంకటేశ్వర్లుకి టిడిపి నేతలు ఘన నివాళి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మిట్టపాలెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్యామల పెద్ద వెంకటేశ్వర్లు శుక్రవారం మరణించారు. ఆయన మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డిగారి తండ్రి ముక్కు



నర్సారెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి నివాళులర్పించారు. అనంతరం అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వెంకటేశ్వర్ల కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు, మిట్టపాలెం గ్రామ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## మిట్టపాలెం మాజీ సర్పంచ్ మృతికి పలువురు నివాళి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మిట్టపాలెం గ్రామానికి చెందినమాజీ సర్పంచ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్యామల పెద్ద వెంకటేశ్వర్లు శనివారం మృతి చెందారు. ఆయన పార్థివ



దేహానికి హనుమంతునిపాడు ఎంపీటీసీ సభ్యులు ఉడుముల వెంకట సుబ్బారెడ్డి, హనుమంతుడు ఉప సర్పంచ్ కత్తి కిషోర్, మండల దళిత నాయకులు కత్తి తిరిపాలు నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో గోన యిర్మియా తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కూటమిదే విజయం

**- మార్కాపురం జిల్లా, వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి చంద్రబాబుకే సాధ్యం**

**- తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశంలో ఎంపీ మాగుంట**



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక మాజీ శాసనసభ్యులు మార్కాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి నివాసం వద్ద తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంపీ తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ముందుగా పట్టణంలోని స్థానిక మార్కెట్ యార్డు వద్ద నుంచి తెదేపా భారీ బైక్ ర్యాలీ సందర్భంగా ముందుగా అక్కడ ఉన్న రేనాటి సూర్యుడు







ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహానికి పూలమాల వేసిన శంఖారావం పూరించి భారీ బైకుల ర్యాలీతో పట్టణంలోని నాలుగు మాడవీధులలో బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం నారాయణరెడ్డి నివాసం వద్ద కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి విజయ పదంలో కొనసాగుతుందని, త్వరలోనే చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం జరుగుతుందని, ఈ ప్రాంతం ప్రజల కలయినటువంటి మార్కాపురంలో జిల్లా, వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయటం కేవలం చంద్రబాబుకే సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ మంచి చేసే వారిని ఆదరించి మాగుంట శ్రీనివాస్ రెడ్డి అనే నన్ను, మార్కాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న కందుల నారాయణరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపారు.

మార్కాపురం మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ, గత 22 సంవత్సరముల నుండి మార్కాపురంలో శాసనసభ్యునిగా ప్రతిపక్ష నేతగా ప్రజలకు సేవలు అందిస్తున్నారని, ప్రస్తుతము ఎక్కడి నుండే వచ్చిన ఇక్కడ రాత్రి వేళలు వెళ్లి ప్యాకేజీలు అందించి, పోటీలలో నెగ్గాలని, కూటమి అభ్యర్థులలో సఖ్యత లేదని, ప్రచారాలు కొనసాగిస్తున్నారని, ప్రజలు అటువంటి నమ్మద్దని ప్రతిచోట కూటమి అభ్యర్థులను తెలుగుదేశం పార్టీ వాడినైన నేనే కొంత వెనక్కు తగ్గి వారిని ఆదరిస్తున్నామని, చంద్రబాబు ముఖ్యమంత్రి కావటం జరుగుతుందని, తదుపరి నామినేట్ పదవులు కూటమి అభ్యర్థులకు ముందుగా అవకాశం కల్పించడం జరుగుతుందని ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాగుంట శ్రీనివాస్ రెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. జనసేన, బిజెపి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రెండో రోజు నామినేషన్ దాఖలు చేసిన ఎంపీ అభ్యర్థులు

బాపట్ల మేజర్ న్యూస్ : బాపట్ల వైసిపి పార్లమెంట్ అభ్యర్థిగా నందిగం సురేష్ బాబు,బాపట్ల పార్లమెంట్ టిడిపి అభ్యర్థిగా తెన్నేటి కృష్ణ ప్రసాద్,బి ఎస్ పి బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా డొక్కా జగన్ మోహనరావు నామినేషన్ లు జిల్లా ఎన్నికల అధికారి పి రంజిత్ భాషా కు దాఖలు చేశారు.



# గంటల వ్యవధిలో దొంగల ఆటకట్టు

- ఏటిఎం మిషన్లో నగదు నింపే వాహనం నుండి భారీ నగదు దొంగిలించిన ముగ్గురు అరెస్టు
- చోరీ సొత్తు రూ 66,00,000 నగదు స్వాధీనం
- మీడియాతో జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్





ఒంగోలు, మేజర్‌న్యూస్ :ఏటిఎం మిషన్లో నగదు నింపే వాహనం నుండి భారీ నగదు దొంగతనం చేసిన కేసును చేధించినట్లు జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ తెలిపారు. వారి వద్ద నుండి రూ.66లక్షలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్పీ తెలియజేశారు. గుజ్జుల వెంకట కొండరెడ్డి ఫిర్యాదుదారుడు చోరీ కేసుపై నిఘా పెట్టినట్లు తెలియజేశారు. సన్నమూరు మహేష్ బాబు (22) కామేపల్లి వారిపాలెం గ్రామం, మంగమూరు గ్రామం పోస్ట్, సంతనూతలపాడు మండలం, ప్రకాశం జిల్లా, రాచర్ల రాజశేఖర్ (19) సంతనూతలపాడు మండలం, ప్రకాశం జిల్లా, గుజ్జుల వెంకట కొండరెడ్డి (40)ల పోలీసు అరెస్టు చేశారు. 18వ తేదీన సీఎంఎస్ సెక్యూరిటీ సంస్థ సిబ్బంది వివిధ బ్యాంక్‌ల నుండి మొత్తం రూ 68,00,000ల నగదును తీసుకొని వారి వాహనంలో ఏపి16టిడి 7552 పెట్టుకొని కర్నూల్ రోడ్‌లోని వర్మ హెటల్ సమీపంలో గల ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ఆవరణంలో గల పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఏటిఎం వద్దకు మధ్యాహ్నం సుమారు 2.15 గంటలకు వచ్చి నగదు వున్న వారి వాహనాన్ని అక్కడ నిలిపి భోజనం చేయుటకు ఏటిఎం సెంటర్ వెనుక రూమ్‌లోనికి వెళ్లి 2.45 గంటలకు వాహనం దగ్గరకు వచ్చినట్లు ఈ మధ్యలో గుర్తుతెలియని వ్యక్తులు వారి వాహనంలోని రూ 66,00,000ల నగదును దొంగిలించుకు పోయినట్లు గుర్తించి వారి మేనేజర్‌కు తెలియపరచగా వారి మేనేజర్ ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్‌లో రిపోర్ట్ ఇచ్చారు. ఈ కేసుని ప్రకాశం జిల్లా ఎస్పీ సుమిత్ సునీల్ సవాలుగా తీసుకొని కేసుని ఛేదించడానికి అడిషనల్ ఏఎస్పీ (క్రైమ్) యస్.వి. శ్రీధర్ రావు, ఒంగోలు డిఎస్పీ పర్యవేక్షణలో ఒంగోలు తాలూకా సీఐ, వారి సిబ్బందితో 4స్పెషల్ టీములు ఏర్పాటుచేశారు.అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టి సాంకేతిక పరిజ్ఞానంతో ముద్దాయి గతంలో సీఎంఎస్ సంస్థలో పనిచేసి మానేసిన సన్నమూరు మహేష్ అనే వ్యక్తిగా గుర్తించారు. రాబడిన సమాచారం మేరకు ఒంగోలు తాలూకా ఇన్స్పెక్టర్, సిబ్బంది ముద్దాయి మహేష్ బాబును నగదుతో సహా పేర్నమిట్ట శివారులో గల ఎన్ఎస్పీ కెనాల్ దగ్గరలో శుక్రవారం ఉదయం 7 గంటలకు అదుపులోనికి తీసుకొని అతని వద్ద నుండి మొత్తం రూ 66,00,000 నగదు, సిఎంఎస్‌కు చెందిన క్యాష్ బ్యాగ్, ముద్దాయి మోటార్ సైకిల్‌ను మధ్య వర్తుల సమక్షంలో స్వాధీనపరుచుకున్నారు. రాచర్ల రాజశేఖర్ మరియు సిఎంఎస్ మేనేజర్ గుజ్జుల వెంకట కొండరెడ్డిల ప్రోత్సాహం మరియు సహకారం తోనే ఈ నేరానికి పాల్పడినట్లు అంగీకరించాడు. మిగిలిన ఇద్దరు ముద్దాయిలైన రాచర్ల రాజశేఖర్, జి.వెంకట కొండారెడ్డి లను కూడా లింగారెడ్డి కాలనీలో అరెస్టు చేసినట్లు తెలియజేశారు.

**ఎస్పీ అభినందనలు...**

ఈ దొంగతనం కేసును ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన అడిషనల్ ఎస్పీ (క్రైమ్) ఎస్.వి శ్రీధర్‌రావు, ఒంగోలు డిఎస్పీ యం. కిషోర్ బాబు, ఒంగోలు తాలూకా సిఐ భక్తవత్సలరెడ్డి, సిసిఎస్ సిఐ టి. విజయ కృష్ణ, ఎస్సైలు పున్నారావు, విజయ కుమార్, మద్దిపాడు ఎస్సై మహేష్, ఏఎస్ఐలు టి.బాలాంజనేయులు, నాగేశ్వరరావు, సురేష్‌బాబు, రమేష్‌బాబు, హెడ్ కాని స్టేబుళ్లు రామకృష్ణ, రాంబాబు, ఖాజావళీ, కానిస్టేబుల్ లు రవి కుమార్, నాగేశ్వరరావు, హనోక్, రత్నబాబు, శ్రీనివాసులు, శ్రీనివాసరావు, రత్తయ్య, హెూమ్ గార్డ్ శేషగిరిరావులను ప్రత్యేకంగా అభినందించారు. ప్రశంస పత్రాలు అందజేశారు.

# పేదలను ధనికులుగా మార్చేలా బీజేపీ మేనిఫెస్టో రూపకల్పన : డాక్టర్ ఏలూరి

మార్కాపురం, మేజర్‌న్యూస్: బీజేపీ ప్రకటించిన మేనిఫెస్టో పేదలకు వరంగా మారిందని ఆ పార్టీ నేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు. మేనిఫెస్టోలోని పేదల అంశాలపై శుక్రవారం మాట్లాడిన డాక్టర్ ఏలూరి. పేదలను ధనికు లుగా మార్చేలా తమ పార్టీ మేని ఫెస్టో ఉందని తెలిపారు. మేని ఫెస్టోలోని పలు అంశాలను వివ రించిన ఆయన పేదల అభివృద్ధే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. పేదలకు ఇంటింటికి పైప్ ద్వారా గ్యాస్ కనెక్షన్, సూర్య ఘర్ పథకం కింద ఉచితంగా విద్యుత్తు సరఫరా, ఇంటి పైకప్పు నుంచి సౌర విద్యుత్ ఉత్పత్తితో ఆదాయం. మూడు కోట్ల మంది మహిళలను లక్ష అధికారు లను చేసేలా మేని ఫెస్టో రూప కల్పన జరిగిందని ఏలూరి అన్నారు.



అలాగే ఐదేళ్లపాటు 80కోట్ల మందికి ఉచిత రేషన్.. చిల్లర వర్తకులకు గ్యారెంటీ లేకుండా రూ.50 వేల రుణాలు, ముద్ర పథకం రుణం 20 లక్షల రూపాయలకు పెంపు, 10 కోట్ల మంది రైతులకు పిఎం కిసాన్ పథకం కొనసాగింపు, మూడు కోట్ల మంది మహిళలకు ఉచితంగా ఇల్లు నిర్మించేలా బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అంతేకాదు 70 ఏళ్లు పూర్తయినవారికి ఆయుష్మాన్ భారత్ పథకం వర్తింపు వంటి అంశాలు పేదల తలరాతను మార్చేస్తాయని అన్నారు. మోదీ నేతృత్వంలోని పదేళ్లలో దేశం ఎంతో ప్రగతి సాధించిందన్న ఏలూరి రామచంద్రారెడ్డి, భారతీ యుల 500 ఏళ్ల నాటి రామ మందిరం కలను నెరవేర్చిందన్నారు. హిందుత్వ స్ఫూర్తితో అద్భుతమైన, అనిర్వచనీయమైన ఆర్థిక వృద్ధితో భారత్ విశ్వగురుగా అవతరించిందని ఇది విజన్ కలిగిన నరేంద్ర మోదీ వలనే సాధ్యమైందని అన్నారు. అందువల్ల దేశప్రగతి దేదీప్యమానంగా శాశ్వతంగా వెలిగిపోవాలి అంటే మరోసారి నరేంద్ర మోదీ ప్రధాని కావాలని డాక్టర్ ఏలూరి నొక్కి చెప్పారు.

# రెండో రోజు 15 నామినేషన్లు

## ప్రకాశంలో కనిగిరి మినహా 7 అసెంబ్లీలకి నామినేషన్లు దాఖలు

### ఒంగోలు పార్లమెంట్‌కు నామినేషన్లు నిల్

ఒంగోలు, మేజర్‌న్యూస్:

రెండో రోజు ప్రకాశం జిల్లాలో 15 నామినేషన్లు దాఖలైయ్యాయి. ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను కనిగిరి మినహా 7 అసెంబ్లీలకి శుక్రవారం నామినేషన్లు దాఖలైయ్యాయి. ఒంగోలు పార్లమెంట్‌కు మాత్రం ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు.

**నామినేషన్లు ఇవే...**

102-యర్రగొండపాలెం అసెంబ్లీ నియోజకవర్గం టిడిపి అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు రెండు నామినేషన్లు సెట్లు దాఖలు, 103-దర్శి అసెంబ్లీ నియోజకవర్గం టిడిపి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మీ నామినేషన్ దాఖలు, 107-సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గం టిడిపి అభ్యర్థి బొమ్మాజి నిరంజన్ విజయ్ కుమార్ నామినేషన్ దాఖలు, 108-ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం స్వతంత్ర్య అభ్యర్థి హుసేన్ బీ. షేక్ నామినేషన్ దాఖలు, బట్టి రమేష్ బాబు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు, స్వతంత్ర్య అభ్యర్థిగా మన్నం సుధీర్ కుమార్ నామినేషన్ దాఖలు, 110- కొండేపి అసెంబ్లీ నియోజకవర్గం వైసిపి అభ్యర్థిగా ఆదిమూలపు సురేష్ నామినేషన్ దాఖలు, డోలా రాజేశ్వరి టిడిపి వైపున, డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి నామినేషన్ దాఖలుచేశారు. 111-మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గం స్వతంత్ర్య అభ్యర్థిగా పొట్టి వెంకట సుబ్బారావు నామినేషన్ దాఖలు, 112-గిద్దలూరు అసెంబ్లీ నియోజకవర్గం టిడిపి అభ్యర్థిగా ముత్తుముల అశోక్‌రెడ్డి నామినేషన్ దాఖలు, వైకాపా అభ్యర్థి కుందురు నాగార్జునరెడ్డి నామినేషన్ దాఖలు, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా జువ్వాజి పవన్ కుమార్ నామినేషన్ దాఖలు, వైఎస్ఆర్ సిపి తరుపున కుందురు కల్పన నామినేషన్ దాఖలు, లక్ష్మీ రామా నాయక్ ముదావత్ స్వతంత్ర్య అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. 113-కనిగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఎలాంటి నామినేషన్లు దాఖలు కాలేదు.

# పెరుగుతున్న సర్వైకల్ క్యాన్సర్ కేసులు..

## అందుబాటులో వ్యాక్సిన్లు.. తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ఆడవారిని బ్రెస్ట్ క్యాన్సర్ తరువాత భయాన్ని రేపుతున్న మరో క్యాన్సర్ గర్భాశయ క్యాన్సర్ దీనినే ఆంగ్లంలో మెడికల్ పరిభాషలో సర్వైకల్ క్యాన్సర్‌గా చెప్పుకుంటాము. భారత దేశంలో సర్వైకల్ క్యాన్సర్ కేసులు క్రమంగా పెరిగిపోతున్నారు. ప్రతీ 8 నిమిషాలకు ఓ మహిళ సర్వైకల్ క్యాన్సర్ ద్వారా మరణిస్తోందంటే ఆ క్యాన్సర్ కు ఉన్న తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. ఈ గర్భాశయ క్యాన్సర్ నివారించడానికి హెచ్‌పీవీ వ్యాక్సిన్ కూడా అందుబాటు లో ఉంది. కానీ అవగాహన లేకపోవడం వల్ల ప్రతీ సంవత్సరం లక్ష న్నర మంది ఈ వ్యాధితో మరణిస్తున్నారు. 2025 నాటికి ఆ సంఖ్య 2 లక్షలు దాటుతుందంటున్నారు. హ్యూమన్ పాపిలోమా వైరస్ వల్ల సర్వైకల్ క్యాన్సర్ వస్తుంది. ఎక్కువ మందితో శృంగా రంలో పాల్గొన్నవారికి ఈ హ్యూమన్ పాపిలోమా వైరస్ సోకే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయ్. శృంగారం ద్వారా ఈ వైరస్ ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది. వైరస్ సోకిన ప్రతీ ఒక్కరికీ క్యాన్సర్ వచ్చే అవకాశం లేదు. ఇటు మహిళలతో పాటు అటు పురుషులకు కూడా ఈ వైరస్‌సోకి ఇతర అనారోగ్య సమస్యలను గురయ్యే అకవాశం ఉంది. ముందుగానే వ్యాక్సిన్ ఈ సర్వైకల్ క్యాన్సర్‌ను నివారించాలంటే 9నుంచి 18 ఏళ్ల లోపు ఉన్న అందరు యువతులు ఈ హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను తీసుకోవాలి. 21ఏళ్లు నిండిన యువతులు, పెళ్లై శృంగారంలో పాల్గొని రెండేళ్లు అయిన మహిళలు పీఏపీ(పపనికోలా) పరీక్ష తప్పకుండా చేసుకోవాలి. ఈ టెస్ట్ ద్వారా సర్వైకల్ క్యాన్సర్‌ను గుర్తించి వెంటనే చికిత్స చేసే వీలుంటుంది. మూడు రకాలుగా హెచ్‌పీవీ వైరస్ హ్యూమన్ పాపిలోమా వైరస్ మూడు రకాలుగా ఉంటుంది. హైరిస్క్ హెచ్‌పీవీ, లోరిస్క్ హెచ్‌పీవీ, సాధారణ హెచ్‌పీవీ. హెచ్‌పీవీ స్థాయి 16, 18గా ఉంటే హైరిస్క్‌గా పరిగణిస్తారు. ఇవే క్యాన్సర్‌కు దారితీస్తుంది. హైరిస్క్ ఉన్నవారిలో డెబ్బై శాతం సర్వైకల్ క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది. ఇక లోరిస్క్ హెచ్‌పీవీ స్థాయి 6, 11గా ఉంటుంది. లోరిస్క్ ఉన్నవారిలో 90 శాతం మందికి జననేంద్రియాలపై దద్దుర్లు వచ్చే అవకాశం ఉంది. ఇవే దద్దుర్లు తరువాత క్యాన్సర్‌కు ప్రధాన కారణమౌతాయ్. సాధారణ హెచ్‌పీవీలో లక్షణాలు ఎక్కువగా కనిపించవు. దానంతట అదే తగ్గిపోతుంది. అయితే హెచ్‌పీవీ వైరస్ సోకగానే లక్షణాలు కనిపించడానికి చాలా సమయం పడుతుంది. వ్యాధి తీవ్రమవుతేనే దద్దుర్లు లాంటి లక్షణాలు కనిపిస్తాయ్. హెచ్‌పీవీ వ్యాక్సిన్ 9 నుంచి 45 ఏళ్ల మహిళలు ఈ హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను తప్పనిసరిగా తీసుకోవాలి. 50ఏళ్లు నిండిన మహిళకు ఈ సర్వైకల్ క్యాన్సర్ సోకే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నట్లు రిపోర్టులు చెబుతున్నాయ్.

